www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 123 బుధవారం, జనవరి 28, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## నేటి నుంచే మేడారం జాతర

మొదలైన జాతర సందడి

పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం

భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం



2లో

## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

అఖిలపక్షం నిర్వహించిన కేంద్రం

వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



2లో



## యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

- నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితులకు పరిహారం
- సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,జనవరి 27 :** యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు మిగతా2లో...

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

● రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు ● కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ● పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన

● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జనవరి 27 :** తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టా మని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో మిగతా2లో...

## భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం

● ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ

● వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు



**న్యూఢిల్లీ,జనవరి 27 :** భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్-2026ను వర్చువల్‌గా ప్రారం భించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లా డారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అంది స్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. మిగతా2లో...



## సింగరేణి బొగ్గు స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి

- గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

**హైదరాబాద్,జనవరి 27 :** సింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్ట నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్‌ఆర్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అంశంపై మిగతా2లో...

## దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు

- తాను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా
- నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం
- 8కోట్లతో అత్యాధునికంగా నిర్మించామన్న కోమటిరెడ్డి



**నల్లగొండ,జనవరి 27 :** కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్ లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. మిగతా2లో...



## మేడారం జాతర శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి 27 :** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లేవారికి, రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు అమ్మవార్ల దర్శనంతో కృపకు పాత్రులై, ఆధ్యాత్మిక శాంతిని పొందాలని సీఎం ఆకాంక్షించారు. దర్శనానంతరం ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ తమ ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. మేడారం జాతరకు అవసరమైన మిగతా2లో...

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా







ఫిబ్రవరి 11న పోలింగ్...12 అవసరమైతే రీపోలింగ్

ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి

16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక

నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు

31న నామినేషన్ల పరిశీలన...ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ

వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని

**హైదరాబాద్,జనవరి 27 :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగ్ మిగతా2లో...



## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే...

అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢచారి

కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్

మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత

**హైదరాబాద్,జనవరి 27 :** తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత మిగతా2లో...

# నేటి నుంచే మేడారం జాతర

**ములుగు,జనవరి 27 :** రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు..మళల్ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్ని ర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గ్దదెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9-10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడు కుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గ్దదెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ,జనవరి 27 :** బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అనుసరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన మంగళవారం అఖజల పక్షభేటీ జరిగింది. సమావేశానంతనం వివరలాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. అయితే 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు. ఆయా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశం అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. అయితే, బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో.. సంబంధిత అంశాలపై చర్చలు జరపడమనేది నియమమని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం నడచుకుంటామని చెప్పారు. ఎంపీలంతా ప్రజా సమస్యలను లేవనెత్తేందుకే ఎన్నికయ్యారని, వారికి భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, కానీ.. ఇతర సభ్యులు చెప్పేది వినడం కూడా బాధ్యతేనని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సమావేశాల అజెండా పంచుకుంటామని చెప్పారు. సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి కెఆర్ సురేశ్ రెడ్డి, లావు కృష్ణదేవరాయలు, పిల్లి సుభాష్ చంద్రబోస్‌లు పాల్గొన్నారు.

# దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ.8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు.

ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు.

అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు. నల్లగొండ మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్ గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎం ను కోరినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

## భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5-10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

## సింగరేణి బొగ్గు స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది. కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావిస్తున్నారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు. స్కామ్‌ల విషయంలో పాలకుల నుంచి స్పష్టమైన జవాబు లేదు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారు. నిబంధన పెట్టిన 9 నెలల్లో ఎందరు కాంట్రాక్టర్లు సందర్శించారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ శ్వేతపత్రం విడుదల చేయాలి. రింగ్ మాస్టర్ సృజన్‌రెడ్డి.. సీఎం బావమరిదేనా? కాదా? స్పష్టత ఇవ్వాలి. సింగరేణి కుం భకోణాన్ని అడ్డుకోవాలని గర్నవర్‌ను కోరాం' అని కేటీఆర్ తెలిపారు.

## మేడారం జాతర శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని సీఎం తెలిపారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. జాతర ఏర్పాట్లపై ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలు అత్యంత ప్రాధాన్యంగా ఉండాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

# యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

(మొదటి పేజీ తరువాయి)

పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే...

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి కూడా సంతోష్ రావేనని ఆరోపించారు.ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు కవిత. బీఆర్ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు. ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్ఎస్ సస్పెండ్‌కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్‌ను ఉద్యమకారులకు, పేద ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి అనుకూలంగా కేటీఆర్, హరీశ్ రావులు ట్వీట్లు పెట్టడాన్ని బీఆర్ఎస్ క్యాడర్ గమనించుకోవాలని కవిత సూచించారు. బీఆర్ఎస్‌లో అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. ఎం రేవంత్‌రెడ్డికి సంతోష్‌రావు గూఢచారి. నేను ముందునుంచి చెబుతున్న దెయ్యం ఆయనే. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ సంతోష్‌కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలి. ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం నాకు లేదని కవిత వ్యాఖ్యానించారు. గుంపు మేస్త్రీ రేవంత్ తన గూఢాచారిని ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపాడుకుంటాడని.. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి సరఫరాదారులు, స్మగ్లర్లకు భయం లేదని కవిత అన్నారు. ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే భయం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్దులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్దులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్దం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# గోలివాడ సమ్మక్క--సారక్క గద్దెలను సందర్శించిన పాత్రికేయులు..!!





**గోదావరిఖని జనవరి 27 (పీపుల్స్ న్యూస్)** పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలంలోని గోలివాడ గ్రామంలో ఉన్న ప్రసిద్ధ సమ్మక్క--సారక్క గద్దలను పాత్రికేయులు సందర్శించారు. ఈ సందర్భంగా గద్దల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, జాతర ఏర్పాట్లపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. సమ్మక్క--సారక్క జాతరకు సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్య ఏర్పాట్లపై పాత్రికేయులు పరిశీలించారు. జాతర సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు అధికారులు పాత్రికేయులకు తెలిపారు.అలాగే గద్దల పరిసరాల్లో చేపడుతున్న భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, జాతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# భక్తుల పుణ్యస్నానాల కోసం ఎల్లంపల్లి గేట్లు ఎత్తివేత:

### నదీ తీర ప్రజలకు హై అలర్ట్!



**రామగుండం జనవరి 27 (పీపుల్స్ న్యూస్)** సమ్మక్క--సారలమ్మ గద్దెల దర్శనానికి పోటెత్తే భక్తుల సౌకర్యార్థం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. భక్తుల పుణ్యస్నానాల నిమిత్తం (మంగళవారం) మధ్యాహ్నం 03:00 గంటలకు ప్రాజెక్ట్ వరద గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.సుమారు 1000 క్యూసెక్కుల విడుదల రామగుండం, మంచిర్యాల నియోజకవర్గాల పరిధిలోని గద్దెల వద్దకు వచ్చే భక్తులకు నీటి ఎద్దడి కలగకుండా ఉండేందుకు, సుమారు 1000 క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ ప్రవాహంలోకి వదలనున్నట్లు ఇరిగేషన్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పి. రవీంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రమాదం పొంచి ఉంది.. అప్రమత్తంగా ఉండండి!

గేట్లు ఎత్తడం వల్ల నదీ ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున, పరివాహక ప్రాంత ప్రజలు కింది జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

భక్తులకు సూచన:పుణ్యస్నానాలకు వెళ్లే భక్తులు లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలనీ, చేపల వేటకు వెళ్లేవారు, పల్లెకారులు నదిలోకి దిగరాదనీ, పశువులు, గొర్రెల మందలను నది పరివాహక ప్రాంతాలకు తీసుకెళ్లవద్దనీ,?పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.ప్రవాహం ఉధృతంగా ఉండే అవకాశం ఉన్నందున, ఎవరూ కూడా ప్రమాదకర ప్రాంతాల్లోకి ప్రవేశించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని నీటి పారుదల శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# పచ్చిదా? వండినదా? బీట్‌రూట్ ఎలా తింటే మీ రక్తం బుల్లెట్ వేగంతో పెరుగుతుందో తెలుసా?



బీట్‌రూట్ అనగానే మనకు గుర్తొచ్చేది దాని గాఢమైన ఎరుపు రంగు. కేవలం రంగులోనే కాదు, పోషకాల్లో కూడా ఇది ఎంతో 'రిచ్'. రోగనిరోధక శక్తిని పెంచడం నుండి రక్తపోటును నియంత్రించడం వరకు బీట్‌రూట్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే, చాలా మందికి ఉండే పెద్ద సందేహం ఏంటంటే.. బీట్‌రూట్‌ను పచ్చిగా తింటే మంచిదా లేక వండుకుని తింటే మంచిదా? తాజా అధ్యయనాల ప్రకారం ఈ రెండు పద్ధతుల్లోనూ ప్రయోజనాలు ఉన్నప్పటికీ, పోషకాల లభ్యతలో చిన్నపాటి వ్యత్యాసాలు ఉన్నాయి.నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ (2021) ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, టైప్-2 డయాబెటిస్ ఉన్నవారు 8 వారాల పాటు ప్రతిరోజూ పచ్చి బీట్‌రూట్‌ను తీసుకుంటే వారి రక్తంలోని చక్కెర స్థాయిలు, రక్తపోటు గణనీయంగా తగ్గాయి. అంతేకాకుండా, ఇది మెదడు పనితీరును కూడా మెరుగుపరుస్తుందని తేలింది. అదే సమయంలో, ఉడికించిన బీట్?రూట్ జీర్ణక్రియకు ఎంతో సులభంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ అద్భుతమైన కూరగాయ గురించి మరిన్ని ఆసక్తికర విషయాలు ఇప్పుడు తెలుసుకుందాంపచ్చి బీట్?రూట్ వర్సెస్ ఉడికించిన బీట్‌రూట్:పచ్చి బీట్‌రూట్ : ఇందులో విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు గరిష్టంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు వాపులను తగ్గిస్తాయి. అథ్లెట్లకు స్టామినా పెంచడంలో ఇది ఎంతో తోడ్పడుతుంది.ఉడికించిన బీట్?రూట్ : బీట్?రూట్?ను ఉడికించడం వల్ల అందులోని పీచు పదార్థం మెత్తబడుతుంది, దీనివల్ల జీర్ణక్రియ సులభతరం అవుతుంది. ఉడికించిన తర్వాత కూడా ఇందులో పొటాషియం, మెగ్నీషియం మరియు ఐరన్ వంటి ముఖ్యమైన ఖనిజాలు అలాగే ఉంటాయి. అయితే, నీటిలో కరిగే విటమిన్లు వేడి వల్ల కొంతవరకు తగ్గే అవకాశం ఉంది.బీట్‌రూట్‌ను ఆహారంలో చేర్చుకునే 4 సులభమైన మార్గాలు: జ్యూస్ లేదా స్మూతీ: బీట్‌రూట్‌ను ఆపిల్, క్యారెట్ లేదా ఆరెంజ్‌తో కలిపి జ్యూస్ లా చేసుకుని తాగితే అది ఒక అద్భుతమైన 'డిటాక్స్ డ్రింక్'లా పనిచేస్తుంది. సలాడ్స్: పచ్చి బీట్‌రూట్‌ను తురిమి ఆకుకూరలు, డ్రై ఫ్రూట్స్ నట్స్?తో కలిపి సలాడ్‌లా తీసుకోవచ్చు.బీట్‌రూట్ రైతా: తురిమిన బీట్‌రూట్‌ను పెరుగులో కలిపి, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి చాట్ మసాలా చల్లుకుంటే రుచికరమైన రైతా సిద్ధం.బీట్‌రూట్ సబ్జీ లేదా పరాఠా: ఉడికించిన బీట్?రూట్?తో కూర వండుకోవచ్చు లేదా దానిని మెత్తగా చేసి పరాఠాల్లో స్టఫింగ్ లా వాడుకోవచ్చు. పిల్లలకు బీట్‌రూట్ పాన్ కేక్స్ కూడా ఒక మంచి హెల్తీ ఆప్షన్.

# దివ్యాంగుల సంక్షేమం గురించి ఆలోచించే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం

### రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు





**మధిర/ఖమ్మం /జనవరి 27/(పీపుల్స్ న్యూస్):**దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు.అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వాసంతి, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ ఎస్ఇ యాకుబ్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయ చందర్, మధిర తహసీల్దార్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణతోనే సుందరనగరం సాధ్యం

### రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం/ జనవరి 27/(పీపుల్స్ న్యూస్):**ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం రూలకల్పనకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక 36వ డివిజన్ లో 63 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రజక భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, రూ. 2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి మంత్రివర్యులు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్, సిబ్బందిని పెంచి, 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజారోగ్యం కోసం పట్టణ పీ.హెచ్.సీ.ల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పి.హెచ్.సి. లతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి, పేద వారికి ఉపయోగం కలుగుతుందని అన్నారు. కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే, వ్యాపారం బాగా ఉంటుందని, విలువ పెరుగుతుందని, నగరం అందంగా తయారవుతుందని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. కస్బా బజార్ విస్తరణతో బ్రాండెడ్ షో రూమ్ లు వచ్చాయని తెలిపారు. చుట్టుపక్కల జిల్లాల వారు ఖమ్మం లో నివసించేలా మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. విస్తరణలో కోల్పోయిన వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అన్ని కులాలు, వర్గాల వారు సామరస్య జీవనం ఉండేలా ఖమ్మం నగరాభివృద్ధి చేయాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గోలి వాడ సమ్మక్క--సారలమ్మ జ్యోతిరావు సందర్శించిన మనాలి

### భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా చూడాలి.
### మనాలి రాజ్ ఠాకూర్







**రామగుండం జనవరి 27 (పీపుల్స్ న్యూస్):**రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, వారి సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ గోలివాడలోని సమ్మక్క--సారలమ్మ గద్దెలను సందర్శించారు.రేపటి నుంచి ప్రారంభం కానున్న సమ్మక్క--సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని, భక్తులు సురక్షితంగా, సౌకర్యంగా అమ్మవార్లను దర్శనం చేసుకునేలా చేపట్టిన ఏర్పాట్లను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు.జాతర సందర్భంగా వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున,ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత కమిటీ సభ్యులు, అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.ముఖ్యంగా భక్తుల రాకపోకలకు సంబంధించిన ట్రాఫిక్ నిర్వహణ, త్రాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత, విద్యుత్ సరఫరా, పారిశుధ్య ఏర్పాట్లు వంటి మౌలిక వసతులు సక్రమంగా ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో పాటు, వృద్ధులు, మహిళలు, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర నిర్వహణలో భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, క్రమశిక్షణతో కార్యక్రమాలు కొనసాగించేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆమె తెలిపారు.భక్తుల సహకారంతో ఈ జాతరను విజయవంతంగా నిర్వహించాలని కమిటీ సభ్యులను కోరారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, జాతర కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొని, చేపట్టిన ఏర్పాట్లపై వివరాలు అందజేశారు.

# అడ్డగోలు హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను వంచించింది కాంగ్రెస్..!!

### మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్
### కళ్యాణ్ నగర్ లక్ష్మి నగర్ లో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుల పంపిణీ





**గోదావరిఖని టౌన్ జనవరి 27 (పీపుల్స్ న్యూస్):**అబద్దాలకు మట్టసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హామిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం స్దానిక కళ్యాణ్ నగర్ లక్ష్మినగర్లో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్ధులను ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాలుగా చేస్తున్న మట్టసాలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి,100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజా ల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రె డెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార కర్తలు బాకీ కార్డును గడపగడపకూ తీసుకె ప్రజలను చైతన్యం చేయాలని పిలుపుచ్చారు. కాంగ్రెస్ పార్టీ మెసాలను విసిగిపోయు న ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మట్టసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయ రెడ్డి గోపు అయిలయ్య యాదవ్ పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి చెలకలపల్లి శ్రీనివాస్ కల్వచర్ల కృషవేణీ బాదె అంజలి ముద్దసాని సంధ్యా రెడ్డి బోడ్డుపల్లి శ్రీనివాస్ మేడి సదానందం ఆర్శనపల్లి శ్రీనివాస్ కుమార్ నాయక్ కరవేద శ్రీనివాస్ రెడ్డి పిల్లి రమేష్ జిట్టవేన ప్రశాంత్ కుమార్ బస్వరాజ్ గంగరాజ్ కిరన్ జీ కనకలక్ష్మి గుర్రం పద్మ అవునూరి వెంకటేష్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గోలివాడ సమ్మక్క--సారలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు పూర్తి..!!







## సంప్రదాయ వైభవంతో ఆధునిక సౌకర్యాలు గోలివాడ జాతర ప్రత్యేకత
## ఎమ్మెల్యే చొరవతో కోటి 15 లక్షల నిధులతో ఆలయ అభివృద్ధి...
## గ్రామాభివృద్ధికి ప్రతీకగా సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు
## చైర్మన్ శంకర్ రెడ్డి చొరవతో భక్తి పర్వం మరింత వైభవంగా

**రామగుండం జనవరి (27 నినాదం):** గోలివాడలో నిర్వహించనున్న సమ్మక్క--సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతి సంవత్సరం వేలాదిగా భక్తులు తరలివచ్చే ఈ మహాజాతరకు ఈసారి మరింత వైభవంగా ఏర్పాట్లు చేశారు.జాతర నిర్వహణకు సంబంధించి చైర్మన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఏవో రాజ్ కుమార్ పర్యవేక్షణలో పటిష్టమైన ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రోడ్లు, దర్శన సౌకర్యాలు వంటి అన్ని మౌలిక వసతులను సమకూర్చారు.ప్రత్యేకంగా కోటి 15 లక్షల రూపాయల వ్యయంతో సమ్మక్క--సారలమ్మ ఆలయ పరిసరాల్లో అద్భుతమైన పునర్నిర్మాణ పనులు చేపట్టడం విశేషం.ఆలయ ప్రాంగణం విస్తరణ, భక్తుల రాకపోకలకు అనువుగా రోడ్ల అభివృద్ధి, శాశ్వత సౌకర్యాల కల్పన వంటి పనులు విజయవంతంగా పూర్తి చేశారు.జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు, సంప్రదాయబద్ధంగా పూజలు, కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈసారి గోలివాడ సమ్మక్క--సారలమ్మ జాతర భక్తి, భవ్యత, సౌకర్యాల సమ్మేళనంగా నిలవనుందని గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మౌలిక వసతులు -- భక్తుల కోసం ప్రత్యేక చర్యలు.

తాగునీటి కోసం ప్రత్యేక వాటర్ ట్యాంకులు, పైప్?లైన్ ఏర్పాట్లు

నిరంతర విద్యుత్ సరఫరా కోసం అదనపు లైటింగ్ ఏర్పాటు

ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బంది

భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్లు, దారి మార్గాల అభివృద్ధి

వృద్ధులు, మహిళలు, పిల్లలకు అనుకూలంగా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు



ఆలయ పునర్నిర్మాణ పనులు

ఆకర్షణగా నిలిచిన అభివృద్ధి

కోటి 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సమ్మక్క--సారలమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు ఈ జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఆలయ ప్రాంగణం విస్తరణ, గర్భగుడి పరిసరాల అభివృద్ధి, భక్తుల కోసం శాశ్వత సౌకర్యాల ఏర్పాటు చేయడం జరిగింది.

భద్రత -- క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి

జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, జన సమూహ నిర్వహణకు పోలీస్ లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

గ్రామస్థుల సహకారం

గ్రామస్తులు స్వచ్ఛందంగా జాతర ఏర్పాట్లలో పాల్గొంటూ, భక్తులకు సహాయం అందిస్తున్నారు. సమ్మక్క--సారలమ్మల ఆశీస్సులతో జాతర విజయవంతం కావాలని గ్రామమంతా భక్తి వాతావరణంతో నిండిపోయింది.ఈసారి గోలివాడ సమ్మక్క--సారలమ్మ జాతర ఆధ్యాత్మిక వైభవం, అభివృద్ధి, ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలవనుంది.

# రూ.5.65 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన











**పటాన్ చెరు, జనవరి 27, (పీపుల్స్ న్యూస్ ):** బల్దియా పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో 5 కోట్ల 65 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఆయా కాలనీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎం సహాయనిధి అండ

**- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, జనవరి 27, (పీపుల్స్ న్యూస్ ) :** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామానికి చెందిన అరేళ్ల శంకర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని మంగళవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో శంకర్ కుటుంబ సభ్యులకు అందచేశారు.

# రాష్ట్రంలో మొదలైన పురపాలక ఎన్నికల సందడి - ఇవాళ్టి నుంచే నామినేషన్ల స్వీకరణ




**సైబరాబాద్ :** పురపోరులో తొలి పర్వం కాసేపట్లో ప్రారంభం కానుంది. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈనెల 30 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో ఫిబ్రవరి 11న పోలింగ్ 13న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికల్లో పోటీకి ఎవరు అర్హులు? డిపాజిట్ ఎంత చెల్లించాలి? ఎవరు ప్రతిపాదించాలి? బీఫాం ఎప్పట్లోగా సమర్పించాలి ఎన్నికల వ్యయ పరిమితి ఎంత ఎస్?ఈసీ మార్గదర్శకాలేమిటో ఈ కథనంలో చూద్దాం.నేటి నుంచి నామినేషన్లు : మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎన్నికల వేడి మరింత రాజుకుంది. ఇవాళ్టి నుంచి ఈనెల 30 వరకు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో నామినేషన్లు స్వీకరించనున్నారు. ఉదయం పదిన్నర గంటలకు రిటర్నింగ్ అధికారులు వార్డుల వారీగా ఓటరు జాబితాలు ప్రకటిస్తారు. ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈనెల 31వ తేదీ ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లు పరిశీలించి చెల్లుబాటైన నామినేషన్ల వివరాలను ప్రకటిస్తారు. తిరస్కరించిన నామినేషన్లపై అభ్యంతరాలుంటే ఫిబ్రవరి 1న అప్పీళ్లు స్వీకరించి 2వ తేదీలోగా పరిష్కరిస్తారు. ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ప్రకటిస్తారు.ఫిబ్రవరి 11న పోలింగ్ : రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరుగుతుంది. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే మరుసటి రోజున నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13వ తేదీ ఉదయం 8గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. మున్సిపాల్టీల ఛైర్?పర్సన్లు, వైస్ ఛైర్?పర్సన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక కోసం ఫిబ్రవరి 14న నోటీసు జారీ చేస్తారు. ఫిబ్రవరి 16న ఉదయం 11 గంటలకు మున్సిపాల్టీల్లో కౌన్సిలర్లు, కార్పొరేషన్లలో కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేస్తారు. అదే రోజున మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు మున్సిపల్ ఛైర్?పర్సన్లు, వైస్ ఛైర్?పర్సన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక నిర్వహిస్తారు. ఎన్నికల ప్రకటనతో హైదరాబాద్? జిల్లా మినహా రాష్ట్రమంతటా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. సరైన కారణాలు చూపకుండా యాభై వేలకు మించి నగదు ఉంటే సీజ్? చేయనున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు.పోటీకి ఈ అర్హతలు తప్పనిసరి : ఎన్నికల్లో పోటీకి అర్హతలు, డిపాజిట్, ఎన్నికల వ్యయ పరిమితిపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే మార్గదర్శకాలు ప్రకటించింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పోటీ చేయాలంటే భారత పౌరుడై కనీసం 21 ఏళ్ల వయసు ఉండాలి. ఏదైనా వార్డు నుంచి కౌన్సిలర్?గా పోటీ చేయాలంటే ఆ మున్సిపాల్టీలోని ఏదైనా ఒక వార్డులో ఓటరుగా ఉండాలి. అదేవిధంగా కార్పొరేటర్?గా పోటీ చేయాలంటే ఆ కార్పొరేషన్?లోని ఒక డివిజన్?లో ఓటరుగా ఉండాలి. పార్టీ తరఫున పోటీ చేస్తే వార్డు లేదా డివిజన్?లోని ఒక ఓటరు ప్రతిపాదించాలి. ఇండిపెండెంట్?గా బరిలో నిలిస్తే పది మంది ఓటర్లు ప్రతిపాదించారు. ఒక ఓటరు ఒకరిని మాత్రమే ప్రతిపాదించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. పోటీ చేసే వ్యక్తి ఆ మున్సిపాల్టీ లేదా కార్పొరేటర్?లో కాంట్రాక్టరుగా ఉండకూడదు. కార్పొరేషన్, మున్సిపాల్టీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో లాభదాయక పదవులు చేపట్టకూడదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగించి ఉంటే వారు పోటీకి అనర్హులు. గతంలో ఎన్నికల్లో పోటీ చేసి ఖర్చుల వివరాలు సమర్పించని కారణంగా ఎస్?ఈసీ అనర్హుల జాబితాలో ఉన్నవారు ఐపీ పెట్టిన వారు కూడా పోటీ చేయరాదు.రూ.5 వేల వరకు డిపాజిట్ : ఎన్నికల అధికారి ఇచ్చిన నామినేషన్ ఫారంతో పాటు ఆస్తులు, అప్పులు, ఆదాయం, కేసుల వివరాలతో కూడిన అఫిడవిట్, ఓటరు ఐడీ కార్డు, ఆధార్, పాస్?పోర్టు సైజు ఫోటోలు సమర్పించాలి. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ స్థానాల్లో పోటీ చేసే వారు డిప్యూటీ తహశీల్దార్ హోదాకు తగ్గని అధికారి సమక్షంలో చేసిన డిక్లరేషన్ ఇవ్వాలి. పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు ఆ పార్టీ బీ ఫారమ్?ను నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసే సమయంలోగా సమర్పించాలి. మున్సిపల్ కౌన్సిలర్?గా పోటీ చేసేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1,250, ఇతరులు రూ.2,500, కార్పొరేటర్?గా పోటీ చేసేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలు రూ.2,500, ఇతరులు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలి.

రూ.10 లక్షలు మించరాదు : ఎన్నికల వ్యయపరితిని కూడా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. కార్పొరేటర్ అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ.10 లక్షలు మించరాదు. కౌన్సిలర్ అభ్యర్థులు గ్రేడ్ వన్ మున్సిపాల్టీల్లో రూ.5 లక్షలు, గ్రేడ్? 2 మున్సిపాల్టీల్లో రూ.4 లక్షలు, గ్రేడ్ 3 మున్సిపాల్టీల్లో రూ.3 లక్షలకు మించి ఖర్చు పెట్టరాదు. ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు, పోస్టర్లు, వాహనాల అద్దె, మైకులు, సమావేశాల నిర్వహణ, సోషల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనం ఖర్చులు అభ్యర్థి ఎన్నికల వ్యయంలోకి వస్తాయి. పార్టీ కార్యాలయం, ఎన్నికల కార్యాలయం అద్దెలు, కరెంటు బిల్లులు, సిబ్బంది జీతాలు అభ్యర్థి ఖర్చుల పరిధిలోకి రావు.

# సాంకేతికత వినియోగంలో నగర పోలీసులు మరో ముందడుగు.







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జనవరి 27, (పీపుల్స్ న్యూస్ ) :** సాంకేతికత వినియోగంలో నగర పోలీసులు మరో ముందడుగు వేశారు. సిటీ ఆర్మ్?డ్ రిజర్వ్ (సీఏఆర్) సిబ్బంది విధుల కేటాయింపులో మానవ ప్రమేయం లేకుండా, పూర్తి పారదర్శకతతో కూడిన అత్యాధునిక 'జనరేటివ్ ఏఐ' విధానానికి శ్రీకారం చుట్టారు. బషీర్‌బాగ్ లోని పాత కమిషనర్ కార్యాలయంలో మంగళవారం నగర సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఉన్నతాధికారులతో కలిసి ఈ నూతన విధానాన్ని ప్రారంభించారు.గతంలో మాన్యువల్ పద్ధతిలో విధుల కేటాయింపు వల్ల జాప్యం జరగడంతో.. సమయం చాలా వృథా అయ్యేంది. వాటికి చెక్ పెడుతూ.. కేవలం రెండు నెలల్లోనే ఈ కొత్త సాంకేతికతను హన్స ఈక్విటీ పార్ట్‌నర్స్ ఎల్ఎల్పీతో కలిసి జనరేటివ్ ఏఐ సాయంతో కొత్త విధానాన్ని ఉన్న?తాధికారులు అభివృద్ధి చేశారు.'హంగేరియన్ మెథడ్' అనే సాంకేతిక పద్ధతి ద్వారా సిబ్బంది సీనియారిటీ, రిజర్వ్?లో ఉన్న రోజులు, రివార్డులు, క్రమశిక్షణ, ఆరోగ్యం వంటి అంశాలను స్కోర్ ఆధారంగా పరిగణనలోకి తీసుకొని కంప్యూటరే విధులను ఖరారు చేస్తుంది. ఇందులో అధికారుల జోక్యం అస్సలు ఉండదు. ఓపెన్ ఏఐ సాయంతో డ్యూటీ అలాట్‌మెంట్ ఆర్డర్లు క్షణాల్లో తయారవుతాయి. దీనివల్ల ఆఫీసు పనిభారం తగ్గి, పోలీసులు శాంతిభద్రతలపై మరింత దృష్టి పెట్టవచ్చునన్నారు. ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక 'ఏఐ చాట్ బాట్' అందుబాటులో ఉంటుంది. డ్యూటీ అలాట్‌మెంట్ కు సంబంధించిన అన్ని విషయాలకు చాట్ బాట్ సమాధానం ఇస్తుంది. ఈ విధానం ద్వారా పైలట్ ప్రాజెక్ట్ కింద 1,796 దరఖాస్తులను పరిశీలించి.. సెక్రటేరియట్, సీఎం ఆఫీస్, ట్రాఫిక్ తదితర విభాగాలతో పాటు ఇంటర్‌సెప్టర్ వాహనాలకు సంబంధించిన 208 డ్యూటీలను సమర్థంగా కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నగర సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బందికి విధుల కేటాయింపును పారదర్శకంగా, జవాబుదారీతనంతో మార్చడం కోసమే అత్యాధునిక 'జనరేటివ్ ఏఐ' విధానాన్ని ప్రారంభించామ?ని తెలిపారు. ఈ విధాన రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన హన్స ఈక్విటీ పార్ట్‌నర్స్ ఎల్ఎల్పీకి చెందిన త్రినాథ బాబు ని, సునీల్ రేగుల ని ఈ సంద?ర్భంగా అభినందించారు. సాంకేతికత ద్వారా పోస్టింగుల్లో అపోహలకు, అసంతృప్తికి తావులేకుండా చూస్తున్నామని, దీనివల్ల సిబ్బందిపై మానసిక ఒత్తిడి తగ్గి విధుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తారని పేర్కొన్నారు. ఈ విధానాన్ని ప్రతి ఒక్కరు ఈ విధానాన్ని వినియోగించుకుని.. డ్యూటీ అలాట్ మెంట్ ఆర్డర్ లను పొందాలని ఆదేశించారు. ఏఐ చాట్ బాట్ లో డ్యూటీ కేటాయింపునకు సంబంధించిన సందేహాల?ను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ కానిస్టేబుళ్లకు జనరేటివ్ ఏఐ విధానం ద్వారా జారీ చేసిన డ్యూటీ అలాట్‌మెంట్ ఆర్డర్లను వారికి అందజేశారు. ఈ సమావేశంలో అదనపు సీపీలు ఎం.శ్రీనివాస్, , తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీలు డి. జోయల్ డేవిస్, శ్వేత, ఐపీఎస్, డీసీపీ, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు, ఐపీఎస్ తో పాటు అన్ని జోన్లు, విభాగాల డీసీపీలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులంటే భయం పోగొట్టి, బాధితుల్లో ధైర్యం నింపడమే మా లక్ష్యం

**- బాలానగర్ సీఐ నర్సింహా రాజు.**

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జనవరి 27, (పీపుల్స్ న్యూస్ ) :** పోలీసులంటే భయం పోగొట్టి, బాధితుల్లో ధైర్యం నింపడమే మా లక్ష్యమని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. బాధితులు ఎఫ్?ఐఆర్ కాపీ కోసం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పోలీసులే నేరుగా బాధితుల వద్దకు వెళ్లి ఎఫ్?ఐఆర్ అందజేసే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ డీజీపీ, సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు బాలానగర్ పోలీసులు ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఘటన వివరాల్లోకి వెళ్తే.. బాలానగర్ పరిధిలోని ఓ పరిశ్రమలో దొంగతనం జరిగినట్లు యజమాని జి. సాంబమూర్తి 'డయల్ 100'కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన




బాలానగర్ సీఐ నర్సింహా రాజు, కేసు నమోదు చేయడమే కాకుండా.. స్వయంగా తన సిబ్బందితో కలిసి సదరు పరిశ్రమ వద్దకు వెళ్లారు. బాధితుడికి అక్కడికక్కడే ఎఫ్?ఐఆర్ కాపీని అందజేసి భరోసా కల్పించారు. ఇకపై సామాన్యులు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కే పని లేకుండా, సేవలే వారి వద్దకు వస్తాయి." బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. పోలీసుల తక్షణ స్పందన ,వినూత్న పనితీరుపై బాధితుడు సాంబమూర్తి హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వనమంతా జనమయ్యే మేడారం మహాజాతరకు వేళాయె - తరలివస్తున్న లక్షలాది భక్తులు



**మేడారం** జనారణ్యం అయింది. మహా జాతర ఆరంభ ఘడియలు సమీపిస్తున్న వేళ పిల్లాపాప, చిన్నాపెద్దా సకుటుంబ సమేతంగా ఊళ్లన్ని ఆదివాసీ తల్లుల చెంతకు చేరుతున్నాయి. ఇవాళ్టి నుంచి 4 రోజుల పాటు సమ్మక్క-సారలమ్మ జాతర వైభవంగా సాగనుంది. రెండేళ్లకోసారి అత్యంత వైభవంగా జరిగే మేడారం మహాజాతరకు అంతా సిద్ధమైంది. కోట్లాది మంది భక్తుల కొంగు బంగారాలైన సమ్మక్క, సారలమ్మ తల్లులు దర్శనం ఇచ్చే సమయం ఆసన్నమైంది. ఆదివాసీ పూజారులు, డప్పు శబ్దాలు, డోలు వాద్యాల నడుమ సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులు ఇవాళ సాయంత్రం గద్దెలపైకి రానున్నారు. మహబూబాబాద్? జిల్లా గంగారం మండలం పూనుగుండ్ల నుంచి బయలుదేరిన పగిడిద్దరాజు మంగళవారం రాత్రి గోవిందరావుపేట మండలం లక్ష్మీపురంలో బస చేశారు.గద్దెలపైకి రావడంతో తొలిఘట్టం : అక్కడి నుంచి కాలినడకన ఇవాళ్టి రాత్రికి జంపన్నవాగుకు చేరుకుంటారు. ఇదే సమయంలో కన్నెపల్లి నుంచి సారలమ్మ, ఏటూరునాగారం మండలం కొండాయ్ నుంచి గోవిందరాజు సైతం జంపన్నవాగు వద్దకు చేరుకుంటారు. భక్తుల జయధ్వానాల మధ్య గద్దెలపైకి చేరుకుంటారు. సమ్మక్క తల్లి భర్త పగిడిద్ద రాజును పెళ్లి కుమారుడిగా ముస్తాబు చేసేందుకు మంత్రి సీతక్క పట్టు వస్త్రాలను పెనక వంశీయులకు అందించారు. జాతరను పురస్కరించుకుని మేడారం విద్యుద్దీప కాంతులతో శోభాయమానమైంది. పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ క్షణమైనా విరామం లేకుండా దర్శనాలు సాగుతూనే ఉన్నాయి.జాతరలో అత్యంత కీలక ఘట్టం సమ్మక్క ఆగమనం. ఆ వనదేవతను గురువారం కొక్కెర కృష్ణయ్య నేతృత్వంలో మేడారం సమీపంలో చిలుకల గుట్టపై నుంచి తీసుకొస్తారు. ఆ తర్వాత కుంకుమభరిణ రూపంలోని సమ్మక్కను తీసుకొచ్చే ఎస్పీ సుధీర్? రాంనాథ్? కేకన్? గౌరవసూచకంగా గాల్లోకి కాల్పులు జరుపుతారు. అనంతరం సమ్మక్కను గద్దెపై ప్రతిష్ఠస్తారు. శుక్రవారం భక్తులు దర్శించుకొని ఎత్తు బంగారాలను సమర్పించడం అక్కడ ఆనవాయితీ. శనివారం దేవతల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది."మేడారం గ్రామంలో ఉన్నటువంటి చిన్న గుడిలో అలైయ్? బలాయ్ తీసుకొని అక్కడ అన్ని పూజ కార్యక్రమాలు నిర్వహించుకుని ఆరు, ఏడు గంటల మధ్య గద్దెను ఎక్కించడం జరుగుతుంది. ఇక్కడ కూడా 50 లక్షల తోటి ఎండోమెంట్? హాల్? కోసం, అర్చీ కోసం ఇవ్వడం జరిగింది. భవిష్యత్?లో ఈ ప్రాంతంలో ఈ మూడు జిల్లాల మధ్య సరిహద్దులో పగిడిద్దరాజు కోలువుదీరున్నాడు. రాబోయే కాలంలో ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చేస్తాం." – మంత్రి సీతక్కభక్తుల కోసం ప్రత్యేక్ష ఏర్పాట్లు : వనదేవతల దర్శనం కోసం రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలివస్తున్నారు. ఆర్టీసీ, ప్రైవేటు వాహనాలన్నీ మేడారం బాట పడుతున్నాయి. మహాజాతరను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సర్కార్? అన్ని ఏర్పాట్లు చేసింది. 2 కోట్లకు పైగా భక్తులు వస్తారనే అంచనాతో తాగునీరు, విద్యుత్?, పారిశుద్ధ్యం, రహదారుల సౌకర్యం కల్పించింది. 42 వేల మంది అధికారులు, 5 వేల మందికి పైగా వైద్యులు, సిబ్బంది భక్తులకు సేవలందించనున్నారు."సమ్మక్క-సారమ్మ అమ్మవారులంటే మాకు ఎంతో నమ్మకం. అమ్మవారులను మొక్కుకుంటే ఏదీ కోరుకున్న అది కచ్చితంగా నేరవేరుతుందని మాకు దృఢమైన నమ్మకం. ప్రతి జాతరకు కచ్చితంగా వచ్చి దర్శించుకుంటాము." – భక్తురాలుఏఐ సాంకేతికతను ఉపయోగించి : మేడారం మహాజాతర ఈ సారి సాంకేతికతకు చిరునామాగా మారింది. ముఖ్యంగా పోలీసులు కృత్రిమ మేధ ఉపయోగించి అనేక సౌకర్యాలు కల్పించారు. అంతేకాదు తప్పిపోయిన చిన్నారులను గుర్తించే పరిజ్ఞానాన్ని మొదటిసారిగా వినియోగిస్తున్నారు. రహదారులు-భవనాలు, పంచాయతీరాజ్?, విద్యుత్తు, నీటిపారుదల, గిరిజన సంక్షేమ, దేవాదాయ, అర్టీసీ, పోలీసు, వైద్య, అగ్నిమాపక తదితర 21 శాఖల సమన్వయంతో భారీ ఏర్పాట్లు చేశారు. ఈ జాతరకు నెల రోజుల నుంచే మేడారానికి భక్తుల రాక ప్రారంభమైంది. ఇప్పటివరకు సుమారు 50 లక్షల మంది దర్శించుకున్నట్లు అంచనా.

## పటాలు లేని గ్రామాల్లో సర్వేకు గెజిట్ - మ్యాప్‌లను రూపొందించనున్న రెవెన్యూశాఖ



**సైబరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఆయా ఊళ్లకు సరిహద్దుల్లో ఏ మండలం ఏ ప్రాంతం ఉంది. ప్రధాన రహదారులు, రైల్వేలైన్లు.. చెరువులు మొదలైన లోకేషన్లు ఎటువైపు ఉన్నాయి. అసలు సరిహద్దుల్లో ఎవరున్నారు అనే వివరాలు లేని 373 గ్రామాల్లో త్వరలో రెవెన్యూ శాఖ సర్వేను ప్రారంభించనుంది. ఖమ్మం, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి తదితర 26 జిల్లాల్లోని 184 మండలాల్లో ఊళ్లకు ఇప్పటివరకు ఎలాంటి గ్రామ పటాలు లేవు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పూర్తిస్థాయిలో మ్యాప్?లను రూపొందించాలని తాజాగా రెవెన్యూశాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని 620 మండలాలకు సర్వే పరికరాలను అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్వోఆర్-2026 (భూభారతి) చట్టప్రకారం త్వరలో ప్రతి రిజిస్ట్రేషన్?-మ్యుటేషన్‌కు భూమి సబ్ డివిజన్‌సర్వే పటాన్ని జత చేయనున్నారు. త్వరలో 310 సర్వే రోవర్లను సిద్ధం చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో 10,952 గ్రామాలకు ఒక జిల్లా యూనిట్‌తో పాటు మండల స్థాయిలో సర్వే యంత్రాంగం అందుబాటులో ఉండేలా కార్యాచరణ కొనసాగుతుంది. తాజాగా రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ కమిషనర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఈ ఏర్పాట్లపై పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.ధరణి పోర్టర్?లో నమోదు చేసిన భూములు వివరాలు తప్పులుగా మారడంతో తెలంగాణలో పెద్ద ఎత్తున భూవివాదాలు తలెత్తాయి. దీంతో వ్యవసాయ భూముల రీసర్వే కోసం ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఒక్కో జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా 70 గ్రామాలను ఎంపిక చేసి గ్రామానికి ఇద్దరు లైసెన్స్‌డ్ సర్వేయర్ల చొప్పున కేటాయించింది. మొదట 500 ఎకరాల్లోపు ఉన్న గ్రామాల్లో ఈ సర్వే చేపట్టనున్నారు. ఒక్కో గ్రామానికి ఇద్దరు లైసెన్స్?డ్ సర్వేయర్లు పని చేయనున్నారు. ఇందులో ఒక్కో సర్వేయర్?కు రూ. 20 వేల చొప్పున చెల్లిస్తుంది. అయితే గ్రామాన్ని రీసర్వే చేయడానికి ఆయా గ్రామాల్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా 15 రోజుల నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.అనుభవం ఉన్న సాంకేతిక నిపుణులతో శిక్షణ : భూసర్వే చేయడానికి ప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియామకం చేసింది. వీరికి సుమారు మూడు నెలలపాటు ట్రైనింగ్ కూడా ఇచ్చింది. ఈ సర్వేయర్లకు సర్వే విభాగంలో అనుభవం ఉన్న సాంకేతిక నిపుణులు, మండల సర్వేయర్లు డీజీపీఎస్‌యంత్రాల సాయంతో ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో కొలతలు, హద్దులు ఏర్పాటు, పటాల రూపకల్పన తదితర స్థాయిలో శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం లైసెన్స్?లు తీసుకున్న సర్వేయర్లు భూభారతి అర్జీల పరిశీలన, భూసర్వేలో కీలకంగా వ్యవహరించే సూచనలు కనిపిస్తున్నాయి.

## మైనారిటీలను ఘోరంగా మోసం చేసిన కాంగ్రెస్







**శేరిలింగంపల్లి, జనవరి 27, (పీపుల్స్ న్యూస్ ) :** అది మైనారిటీ ఫంక్షన్ హాలా లేక మల్టీపర్పస్ ఫంక్షన్ హాలా ఎన్నికలప్పుడు ఒక మాట.. గెలిచాక మరో మాట మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మైనారిటీలను ఘోరంగా మోసం చేస్తున్నారు.. అని బీ.ఆర్.ఎస్ నాయకుడు రాయల కార్తిక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, శ్రీకాంత్ యాదవ్,ఎం. డిఅల్లావుద్దీన్ పటేల్ ,పొట్ట నరేందర్ యాదవ్,ఎం.డి సలీం తో కలిసి మాజీ కార్పొరేటర్ బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకురాలు బొబ్బ నవతా రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్‌లోని ఖానామెట్‌లో ఫంక్షన్ హాల్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, మారుతున్న శిలాఫలకాల పేర్లపై ఆమె మండిపడ్డారు.ఖానామెట్‌లో ఫంక్షన్ హాల్ నిర్మాణం ఓ ప్రహసనంగా మారింది. 2023 అక్టోబర్‌లో నిధులు మంజూరు కాకుండానే హడావుడిగా శిలాఫలకం వేశారు. అప్పట్లో అది 'ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్' అని ప్రచారం చేశారు. కానీ రెండేళ్లు గడుస్తున్నా పనులు ముందుకు సాగలేదు. విచిత్రంగా, 2025లో పాత శిలాఫలకాన్ని తొలగించి, దాని స్థానంలో 'జీహెచ్‌ఎంసీ నిధులతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్' అంటూ కొత్త శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడంపై బీఆర్‌ఎస్‌నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేపై ఆగ్రహం నవతా రెడ్డి ఈ సందర్భంగా బొబ్బ నవతా రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తీరును ఎండగట్టారు.ఓట్ల కోసమే నాటకాలు ఆడుతూ, 2018, 2023 ఎన్నికల సమయంలో ముస్లిం ఓట్ల కోసం మైనారిటీ ఫంక్షన్ హాల్ కట్టిస్తానని హామీ ఇచ్చి, తీరా ఓట్లు దండుకున్నాక వారిని నట్టేట ముంచారని విమర్శించారు. పేరు మార్చి మోసం చేశారు. మైనారిటీల కోసం కేటాయించాల్సిన స్థలంలో, ఇప్పుడు 'మల్టీపర్పస్' అంటూ బోర్డు తిప్పేయడం ముస్లింలను అవమానించడమేనని అన్నారు. గత ఏడేళ్లుగా అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. పార్టీ మారి వంచన చేశారని,. బీఆర్‌ఎస్ పార్టీ ద్వారా గెలిచి, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించడం నైతిక దివాలాకోరుతనమని దుయ్యబట్టారు. త్వరలో రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే, మళ్లీ గుంతలు చూపించి ఓట్లు అడగడానికి ఎమ్మెల్యే కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు.ముస్లిం సోదరులారా.. ఎమ్మెల్యే మోసపూరిత మాటలు నమ్మకండి. రెండు నెలల్లోపు ఇక్కడ మైనారిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టాలి. లేనిపక్షంలో ముస్లిం, హిందూ సోదరులందరినీ కలుపుకొని ఎమ్మెల్యే ఇంటి ముందు భారీ ధర్నా చేపడుతాం అని నవతా రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రభుత్వం విఫలమైతే, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీనే ఈ ప్రాంతంలో గెలిచి, ప్రజల మెప్పుతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## రాందేవ్ రావు హాస్పిటల్ కి అరుదైన పురస్కారం











**కూకట్ పల్లి , జనవరి 27, (పీపుల్స్ న్యూస్ ):** కూకట్ పల్లి రాం దేవ్ రావు అసుపత్రికి అరుదైన పురస్కారం లభించింది. 77 వ గణతంత్ర దినోత్సవాన్నీ పురస్కరించుకొని సోమవారం గవర్నర్ ఎక్సలెన్సీ 2025 ఎట్ హోమ్ కార్యక్రమాన్ని లోక్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , సుధాదేవ్ వర్మ, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాందేవ్ రావు ఆసుపత్రి చేస్తున్న సేవలను గుర్తించి రాందేవ్ రావు హాస్పిటల్ కి గవర్నర్ ద్వారా తెలంగాణ ఉత్తమ హాస్పిటల్ గా ఎంపిక చేశారు. గ్రామీణ , ఫిలాంత్రోపీ వైద్య సేవల నిమిత్తము రాందేవ్ రావు ఆసుపత్రి ని ఎంపిక చేశారని నిర్వహకులు తెలిపారు. ఆరోగ్య శిభిరాలు, పాఠశాల ఆరోగ్య కార్యక్రమం, వ్యాధి నిరోధక టీకాలు, ఉచిత కంటి , శస్త్ర చికిత్సల ద్వారా సేవలశీదించి గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లో రాందేవ్ రావు ఆసుపత్రి సేవలు మరువలేనివి. ఈ పురస్కారం 2 లక్షల రూపాయలు నగదు బహుమతి , అవార్డు గ్రహీతలకు ప్రశంస పత్రాన్ని లోక్ భవన్ హైదరాబాద్ నందు ఇచ్చి గవర్నర్ సత్కరించారు. ఈ అవార్డు ను రాందేవ్ రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కే కమలాకర్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ కార్యకర్తలతో పాటు బీజేపీ, బీఆర్ఎస్,ఐఏఎస్, ఐపీస్, విదేశీ రాయభారులు, స్వతంత్ర సమరయోధులు , స్పీకర్ గడ్డం ప్రసా ద్ కుమార్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, రాష్ట మం త్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు ,అడలూరి లక్ష్మన్, మాజీ గవర్నర్ బండారు దత్తత్రేయ, ఎంపీ ఈటెల రాజేందర్, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు, కె కేశవరావు, బీజేపీ రాష్ట్ర అధ్య క్షులు రాంచందర్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రమణ, డి శ్రవణ్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రా మకృష్ణ రావు, డీజీపీ శ్రీధర్ రెడ్డి పలువురు హాజరయ్యారు. అనంతరం మంగళవారం రాందేవ్ రావు ఆసుపత్రి మేనేజ్ మెంట్ అభినందన కార్యక్రమం నిర్వహించి ఉద్యోగులనందర్నీ అభినందించింది ఈ అవార్డు ద్వారా రాందేవ్ రావు ఆసుపత్రి బాధ్యత సమాజం లో మరింత పెరిగిందని, రోగులను మరింత జాగ్రత్తగా, భద్రంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యజమాన్యం రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి,పృథ్వీరెడ్డి, భారతి రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు,జీవి రమణ తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఈఓ డాక్టర్ యోబు, డాక్టర్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాచార కేసులో నిందితుడికి కారాగార శిక్ష.

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జనవరి 27, (పీపుల్స్ న్యూస్ ) :** అత్యాచార కేసులో నిందితుడికి న్యాయస్థానం 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి తెలిపారు.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో నమోదైన నిందితుడు మహేంద్రనగర్ కాలనీ, చింతల్, జీడిమెట్ల, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాకు చెందిన వ్యక్తి బిట్ల వెంకట్ సాయి (28) గుర్తించామన్నారు. ఈ కేసుకు సంబంధించి, 2017 ఫిబ్రవరి 8 న సాయంత్రం సుమారు 4 గంటలకు బాధితురాలి తల్లి బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. తన కుమార్తెకు నిందితుడితో గత నాలుగు సంవత్సరాలుగా పరిచయం ఉండగా, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెతో సన్నిహితంగా వ్యవహరించి, పలు సందర్భాల్లో బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. 2017 జనవరి 30 న నిందితుడు బాధితురాలితో గొడవపడి వివాహానికి నిరాకరించడంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధితురాలు భవనం మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందిందని తెలిపారు. అనంతరం 2017 ఫిబ్రవరి 05 న స్పృహలోకి వచ్చిన బాధితురాలు, నిందితుడు తనను లైంగికంగా వేధించడమే కాకుండా తన ఫోటోలు బయటపెడతానని, తనతో పాటు తన కుటుంబ సభ్యులను హత్య చేస్తానని బెదిరించాడని పోలీసులకు



తెలిపిందన్నారు.ఈ ఫిర్యాదు ఆధారంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.52/2017గా IPC సెక్షన్లు 376(1), 420, 417, 506 కింద పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. దర్యాప్తులో భాగంగా విచారణాధికారి అన్ని ఆధారాలను సేకరించి, 2017 ఫిబ్రవరి 12 న నిందితుడిని అరెస్టు చేసి న్యాయ రిమాండ్?కు తరలించారన్నారు. దర్యాప్తు పూర్తైన తరువాత గౌరవ న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారని తెలిపారు.పూర్తి స్థాయి విచారణ అనంతరం, కుషాయిగూడలోని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గౌరవ 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి బి. తిరుపతి నిందితుడిని దోషిగా నిర్ధారించి నిందితుడు చేసిన నేరాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, అత్యాచార నేరానికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించిందన్నారు. అదేవిధంగా ఐపీసీ సెక్షన్ 417 కింద ఒక సంవత్సరం సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా, IPC సెక్షన్ 506 కింద మరో సంవత్సరం సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించిందని తెలిపారు.

# మేడారం.. ఓ మహా జనజాతర !

తెలంగాణలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్నాచితకా జాతర్లను ప్రతీ గ్రామంలోనూ..ఆయా ప్రాంతాల్లోనూ చూస్తుంటాం. జాతరలో అనేక రకాల దేవతలను స్మరించుకుంటుంటారు. ఒక్కో జాతర ఒక్కో లక్ష్యంగా సాగుతుంది. స్థానిక దేవతులకు మొక్కులు చెల్లించుకునే జాతరలు ఈ ప్రాంతంలో కోకొల్లు. కొమురవెల్లి, కొత్తకొండ.. కొండపోచమ్మ...ఇలా అనేక జాతరలు ప్రసిద్ది చెందాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనేక జాతరలు సాగుతుంటాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే..మేడారం జాతర మరో ఎత్తు. కేవలం గిరిజన సంప్రదాయాలకే పరిమితమైన ఈ జాతర ఇప్పుడు సర్వజనావళి ఆమోదంగా మారింది. ఇక్కడి సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లించుకోవడం కోసం గిరిజనేతులరే ఎక్కువగా వస్తున్నారు. గద్దెలను దర్శించుకోవడం, బంగారం సమర్పించుకోవడం..మొక్కులు చెల్లించుకోవడం వంటివన్నీ గిరిజన సంప్రదాయంలో సాగినా...అందరినీ ఆకట్టుకునే, ఆకర్శించే జారతగా మేడారం మారింది. అలాగే జాతర నాలుగు రోజులు కోట్ల రూపాయల వ్యాపారం కూడా సాగుతుంది. సామాన్య వ్యాపారులకు ఇక్కడ బతుకు సాగుతుంది. మొత్తంగా మేడారం... జనజాతరకు రంగం సిద్దం అయ్యింది. రెండేళ్ల కోమారు జరిగే జాతర కోసం ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తుంటారు. అమ్మవార్లను దర్శించుకోవడం ఆయనవాయితీగా పెట్టుకున్నవారికి మేడారం జాతర ఓ మహాపండగ. కుటుంబాలతో కలసి అమ్మవారి గద్దెలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకోవడం..తృప్తిగా ఇంటికి రావడంతో మనసు పులకించి పోతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామం మేడారం ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుకుని చూసేలా సిద్దం అయ్యింది. నిజానికి మేడారం పేరులోనే ఒక మహత్తు ఉందేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఈ పేరు చెప్పగానే గిరిజనులు సహా, ఇక్కడికి వచ్చే భక్తులు పులకించి పోతారు. కొత్త చైతన్యం కానవస్తుంది. అమ్మవారిని దర్శించుకోగానే సరికొత్త జీవితంలోకి అడుగు పెడుతుంటారు. అంతా అమ్మదయ అన్న ధీమాతో జీవనాయనం సాగిస్తుంటారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర నిర్వహణ జిల్లా పాలనా యంత్రాంగానికి ఒక పెద్ద సవాల్ లాంటిదే. అయితే వారు కూడా అలవోకగా ఈ జారతను నిర్వహిస్తుంటారు. అందుకు అమ్మదయ కూడా కారణం కావచ్చు. దాదాపు కోటి మందికి పైగా గిరిజనులు, గిరిజనేతరులు హాజరయ్యే ఈ జాతర గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూ ప్రత్యేకంగా నిలిచింది. ఒక అటవీ కుగ్రామంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్న ప్రాంతంలో జరిగే ఈ జాతరను గిరిజన కుంభమేళాగా అభివర్ణిస్తారు. ఈ జాతరకు హాజరయ్యే భక్తజన కోటి ఏయేటికాయేడు పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. కేవలం ఆ తల్లుల దర్శనం చేసుకుంటే చాలు తమ కష్టాలు మాయం అవుతాయన్న భరోసాతో భక్తులు వస్తుంటారు.అందుకే ఏటేటా భక్తుల రాక పెరుగుతోంది. ఎంతోమంది ఎడ్ల బండ్లలో మేడారానికి వచ్చి కనీసం మూడు రోజులు బస చేస్తారు. ఇక్కడే వంటావార్పు చేసుకుని తమ జీవితం ధన్యమయ్యిందని భావిస్తారు. మతాలు, దేశాలు, పద్ధతులు వేరైనా సరే జాతరలు సహజంగా జరిగేవే. కానీ, ఏ జాతరకూ లేని ప్రత్యేకతలు, ఏ జాతరలోనూ కనిపించని విశిష్టతలు మేడారంలో కనిపిస్తాయి. గలగల పారే సంపంగివాగులో పుణ్యస్నానాలు చేసే కుంభమేళా లాంటి దృశ్యాలు ఇక్కడా కనిపిస్తాయి. గణగణ మోగే గంటలు హిందూ దేవాలయాల వాతావరణాన్ని ప్రతిధ్వనిస్తాయి. కొండకోనల మధ్య జనసందోహం శబరిమలను తలపిస్తుంది. తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించే మరో తిరుమల ప్రత్యక్ష మవుతుంది. ఈ జాతర కేవలం కోయల సంప్రదాయాలను గౌరవించడం, గుర్తించడం వరకు మాత్రమే పరిమితం కాదు. నమ్మిన జనం కోసం ప్రాణమైనా ఇవ్వాలనే ఓ సందేశం కూడా అంతర్లీనంగా ఉంటుంది. యుద్ధంలో గెలిచిన కాకతీయులు



సామ్రాజ్యాన్ని విస్తరించుకుని చక్రవర్తులయ్యారు. పోరాటం చేసిన మేడరాజులు మాత్రం దేవుళ్లు అయ్యారు. అయితే ఇక్కడికి వచ్చే వారెవ్వరూ గత చరిత్రలోకి వెళ్లరు.

అమమవార్లపై ఉన్న నమ్మకంతో మొక్కులు చెల్లించుకుంటారు. మళ్లీమళ్లీ వస్తామని మొక్కుకుంటారు. మేడారం మహా జాతరకు అందుకే భక్తులు పోటెత్తుతారు. సమ్మక్క, సారలమ్మ దర్శనం కోసం లక్షలాదిగా తరలివస్తుంటారు. వరాలిచ్చే దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర పరిసరాలు కిక్కిరిసిపోయిన, దర్శనం అవుతుందా కాదా అన్న సందేహం లేకుండా ముందుకు సాగుతుంటారు. మేడారం-పస్రా, మేడారం-తాడ్వాయి రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేయడం ఆనవాయితీ. ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందు భోజనాలు చేస్తూ ఇళ్లకు తిరుగు ప్రయాణమవుతుంటారు. గుడిలో దేవుడు..పూజారి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పొర్లు దండాలు వంటివన్నీ ఏవీ లేని ఈ జాతర తెలంగాణ జాతరల్లో ప్రత్యేకంగా నిలిచిపోతుంది. కోటానుకోట్ల మందికి ఆర్ధ్య దైవంగా సమ్మక్క-సారలమల్మ జాతర నాలుగు రోజులు రంజుగా సాగనుంది.

---

## పక్కాప్రణాళికతో పోలీస్ శాఖ సన్నద్ధం

**జాతర కోసం విధుల్లో 13వేల మంది పోలీసులు**

**డ్రోన్లు, ఎఐ సహకారంతో శాంతిభద్రతల నిర్వహణ**

**విధుల్లో ఉమ్మడి జిల్లా ఎస్పీలు, ఎసీపీలు, డీసీపీలు, డీఎస్పీలు**

**ములుగు,జనవరి27:** మేడారం జాతరలో అత్యంత కీలకమైనది పోలీస్ శాఖనే. ట్రాఫిక్‌తో పాటు శాంతిభద్రతల భారం ఆ శాఖపైనే ఉండటంతో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జాతరలో 13వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్పీలు, ఎసీపీలు, డీసీపీలు, డీఎస్పీలు కూడా విధుల్లో చేరుతున్నారు. బుధవారం నుంచి నాలుగు రోజులపాటు మేడారం మహాజాతర ఘనంగా జరగనుంది. లక్షలాదిగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం 8 జోన్లు, 42 సెక్టర్లుగా జాతరను విభజించి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 21 శాఖలకు చెందిన 42,027 మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది మేడారంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా జాతరలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసు లు ఏఐ సహకారంతో అత్యాధునిక డ్రోన్లు, సీసీ కెమెరాలతో సన్నద్ధం అవుతున్నారు. అలాగే 20 లక్షల మంది భక్తులను సురక్షితంగా జాతరకు చేర్చేందుకు ఆర్టీసీ కార్యాచరణ రూపొందించింది. భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖతో పాటు నీటిపారుదలశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదిరత శాఖలన్నీ కూడా సిద్ధమ య్యాయి. భక్తులకు సెల్ సిగ్నల్స్ సమస్య ఉత్పన్నం కాకుండా భారీగా మొబైల్స్ టవర్లు ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో సుమారు 30వేల మంది భక్తులు తప్పి పోయిన నేపథ్యంలో ఈసారి జియోట్యాగ్ బెస్ట్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకవచ్చారు. వృద్ధులు, పిల్లలకు పస్రా, తాడ్వాయి మార్గాల్లో క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడుతారు. దీంతో ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్‌ను స్కాన్ చేస్తే వివరాలు తెలిసిపోతాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ప్రస్తుతం మేడారంలో అమలు చేస్తున్నారు. అలాగే శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకుని 12క్రైమ్ బృందాలను ఏర్పాటు చేశారు. అలాగే పాత నేరస్తులను గుర్తించేందుకు అస్పత్రి ప్రాంగణాలు, పార్కింగ్ ప్రాంతాల్లో ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతను వినియోగిస్తున్నారు. అపుమానస్పద వస్తువులను గుర్తించే రియల్ టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు. అలాగే టీజీ క్వెస్ట్ అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను జాతరలో వినియోగిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ఎవరు తప్పిపోకుండా, సురక్షిత జాతర లక్ష్యంగా ఏఐ డ్రోన్లు జాతరలో గస్తీ నిర్వహించ నున్నాయి. అలాగే జాతరలో 450 సీసీ కెమెరాలు, 20 డిస్‌ప్లే ప్యానల్స్ వినియోగిస్తున్నారు. కౌడ్ కౌంటింగ్ కెమెరాలు, ఫెస్ రికగ్ననైజేషన్ కెమెరాలను కూడా క్యూలైన్‌లు, అధికంగా భక్తులు ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. అలాగే 42 పార్కింగ్ స్థలాలు, 37 హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. వరంగల్ నుంచి పస్రా వరకు నాలుగు కిలో మీటర్లకు ఒకటి చొప్పున పోలీస్ ఔట్ పోస్టులను ఏర్పాటు చేశారు. అలాగే పస్రా నుంచి మేడారం వరకు రెండు కిలో మీటర్లకు ఒకటి చొప్పున పోలీస్ ఔట్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అలాగే మొబైల్ పెట్రోలింగ్ టీమ్‌లు, మఫ్టీ టీమ్‌లను కూడా ఏర్పాటు చేశారు. 11 క్రేన్లు, 20 జేసీబీలను కూడా సిద్ధంగా ఉంచారు. ములుగు ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.



## మేడరాం జాతరలో కీలకంగా వైద్య సేవలు

- 50పడకల అస్పత్రితో ఏర్పాటు
- ప్రత్యేకంగా 30 హెల్త్ క్యాంపులు



**ములుగు,జనవరి27:** మేడారం జాతరలో వైద్యశాఖ సేవలు కీలకంగా మారాయి. ఈసారి 50పడకల అస్పత్రితో పాటు ప్రత్యేకంగా 30 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు. 5,192మంది మెడికల్, పారా మెడికల్ సిబ్బందిని నియమించారు. జాతర సమయంలో 24గంటలు సేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. 649మంది వైద్యాధికారులు, 154మంది ఆయుష్ వైద్యాధికారులు, 673మంది నర్సింగ్ అధికారులు, 1,905మంది ఆశ వర్కర్లు, 1,111మంది పారా మెడికల్ సిబ్బంది, 331మంది సూపర్‌వైజరిస్టాఫ్, 700మం ది ఇతర సిబ్బదిని నియమించారు. జాతర అనంతరం కూ డా వ్యాధులు ప్రబలకుండా 10మెడికల్ క్యాంపులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటితో పాటు ములు గు జిల్లా అస్పత్రి, ఏటూరునాగారం ఏరియా అస్పత్రిల్లో వైద్య సేవలు అందేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 108 వాహనాలను 15 అందుబాటులో ఉంచుతున్నారు. మరో 15 మొబై ల్ అంబులెన్స్‌లను కూడా జాతరకు తరలిస్తున్నారు.

---

## మేడారంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్

**పలు రూట్లలో రహదారుల విస్తరణ**

**ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్దీరణకు పెద్దపీట**

**ములుగు,జనవరి27:** మేడారం జాతరకు లక్షలాది వాహనాల్లో తరలివస్తుండటంతో ట్రాఫిక్ నియంత్రణ సవాల్‌గానే ఉంటుంది. ఈ సమస్యను తగ్గించేందుకు ఈసారి మేడారానికి సమీపంలోని రోడ్లు.. వంతెనల విస్తరణకు ప్రాధాన్యమిచ్చారు. రూ.100 కోట్లు వెచ్చించి జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో 39 ప్రధాన రహదారులను అభివృద్ధి చేశారు. 10 రోడ్లు, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. వాహనదారులకు ప్రయాణ సౌలభ్యం ఏర్పడనుంది. క్యూలైన్లలో తోపులాటకు ఆస్కారం లేకుండా వెడల్పుగా శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యం, గద్దెల దర్శనం సందర్భంలో తోపులాట నివారణ, రద్దీ సందర్భాల్లో చోరీల కట్టడి అంశాలపై పోలీసుశాఖ భారీ కసరత్తు చేసింది. ట్రాఫిక్ నియంత్రణకు రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసింది. 33 చోట్ల దాదాపు 1500 ఎకరాల్లో మూడు లక్షల వాహనాలు నిలిపేలా పార్కింగ్ స్థలాలను సిద్ధం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను వినియోగిస్తూ యాప్ ద్వారా ట్రాఫిక్ చిక్కులు, దర్శన సమయాల్లో రద్దీని నియంత్రించే చర్యలు చేపట్టనున్నారు. తప్పిపోయే అవకాశం ఉన్న పిల్లలు, వృద్ధులకు క్యూఆర్ కోడ్ ద్వారా జీపీఆర్ఎస్‌ను అనుసంధానం చేసి ఇట్టే గుర్తించే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. సీసీ కెమెరాలు..ఫేస్ రికజ్నేషన్ స్టాఫ్ట్‌వేర్‌తో దొంగలను పట్టుకొనేందుకు సీసీఎస్, షీటీమ్‌లు సన్నద్ధమయ్యాయి. జాతరకు ఆర్టీసీ విశాలమైన ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. 4 వేల బస్సులను ప్రయాణికులను తరలించేం దుకు సిద్ధంగా ఉంచింది. ఈ నెల 31 వరకు మొత్తంగా 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తోంది. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం



వర్తింపజేశారు. జాతర భక్తులకు జంపన్నవాగు వద్ద సౌకర్యాలు ఆధునికీకరించారు. ఘాట్లు మరమ్మతులు చేశారు. బావుల్లో పూడిక తీసి.. మోటార్లతో వాగులోకి నీరు ఎత్తుపోసే ఏర్పాట్లు చేశారు. స్నానాల అనంతరం దుస్తులు మార్చుకోవటానికి మహిళలకు షెడ్లు సిద్ధంగా ఉంచారు. ప్రమాదాల నివారణకు 350 మంది ఈతగాళ్లను సిద్ధంగా ఉంచనున్నారు. జాతరలో వంటల సందర్భంలో ప్రమాదాల నివారణకు 268 మంది అగ్నిమాపక సిబ్బంది శకటాలతో సిద్ధంగా ఉన్నారు.

# అధిక దిగుబడి రాజ్యలక్ష్మి సీడ్స్ ఎర్ర బంగారం మిరప విత్తనాలకు రైతులు ఆధారణ..



★ ఎర్రనల్లి, తెల్లనల్లి, గుబ్బను తట్టుకునే సత్తా.200 మంది రైతులు ప్రదర్శన క్షేత్రం పరిశీలన

**డోర్నకల్(జనవరి 27):-** లీడ్ బీటర్ కంపెనీ తాజా హైబ్రిడ్ సూపర్ రెడ్ హాట్ మిరప విత్తనాలు రైతుల మధ్య విశేష ఆదరణ పొందుతున్నాని డీలర్ చలపతి పేర్కొన్నారు. మర్రిగూడెం సరిహద్దు తండాలోని భూక్య కాలియా వ్యవసాయ క్షేత్రంలో రాజ్యలక్ష్మి సీడ్స్ నిర్వహించిన రైతు ప్రదర్శన క్షేత్రాన్ని మంగళవారం సుమారు 200 మంది రైతులు పరిశీలించి, ఈ విత్తనాల గురించి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఎర్రనల్లి, తెల్లనల్లి వంటి తీవ్రమైన వ్యాధులను తట్టుకునే సామర్థ్యం ఈ విత్తనాలకు ఉందని రైతులు అన్నారు. ముఖ్యంగా మిరపకు తరచుగా వచ్చేగుబ్బ వ్యాధిని అరికట్టే శక్తి ఈవిత్తనాలలో ఉందని వారుతెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ సూపర్ రెడ్ హాట్ మిరప రకం విత్తనాలు రైతులకు మంచి దిగుబడితో పాటు అధిక లాభాలను అందిస్తాయని తెలిపారు. సాధారణ మిరప రకాలతో పోలిస్తే ఈ హైబ్రిడ్ రకం మొక్కలు ఎక్కువ దిగుబడిని ఇస్తాయని చెప్పారు. మార్కెట్లో మంచిధర లభిస్తుందని వారు వివరించారు. వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండటం వల్ల రైతులు పురుగుమందులపై ఖర్చు తగ్గించుకోవచ్చని కూడా వారు పేర్కొన్నారు. ఈ విత్తనాలు జూలూరుపాడులో లభ్యమవుతున్నాయని, ఆసక్తి ఉన్న రైతులు డీలర్ చలపతిని సంప్రదించాలని కంపెనీ యజమాన్యం కోరింది. మరిన్ని వివరాలకు 9441646685 నంబర్?కు సంప్రదించవచ్చని తెలిపారు. రైతు ప్రదర్శన క్షేత్రంలో పాల్గొన్న రైతులు ఈ విత్తనాల గురించి తమ పొలాల్లో పరీక్షించి చూస్తామని, రాజ్యలక్ష్మి సీడ్స్ నాణ్యమైన విత్తనాలను అందించడంలో ప్రసిద్ధి చెందిన సంస్థగా రైతుల మధ్య మంచి పేరు తెచ్చుకుందని స్పష్టం చేశారు. లీడ్ బీటర్ కంపెనీ తయారుచేసిన ఈ సూపర్ రెడ్ హాట్ మిరప విత్తనాలు రైతుల ఆదాయాల్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు అభిప్రాయపడ్డారు.

# ఫిబ్రవరిలో చతుర్గ్రాహి యోగం.. వీరిదే సంపదల భోగం



వేద జ్యోతిష్య శాస్త్రంలో గ్రహాల గమనం, గ్రహాల సంయోగం కారణంగా అన్ని రాశులు ప్రభావితం అవుతాయని మనకు తెలిసిందే. అయితే ఫిబ్రవరి నెలలో జరిగే గ్రహ సంచారాలు కూడా అంతే ముఖ్యమైనవి. ఫిబ్రవరి నెలలో వ్యాపార ప్రదాత అయిన బుధుడు మూడవ తేదీన కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ తర్వాత సంపదలకు రాజు అయిన శుక్రుడు ఫిబ్రవరి 6వ తేదీన కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు.కుంభరాశిలో చతుర్గ్రాహి యోగం.. వీరికి అదృష్టంగ్రహాల రాజు అయిన సూర్యుడు ఫిబ్రవరి 13వ తేదీన కుంభరాశి లోకి సంచారం చేస్తాడు. ఆపై గ్రహాల అధిపతి అయిన కుజుడు ఫిబ్రవరి 23వ తేదీన కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ నాలుగు గ్రహాలు కుంభరాశి లో సంయోగం చెందడంతో చతుర్గ్రాహి యోగం ఏర్పడుతుంది. దీనివల్ల కొన్ని రాశుల వారికి అదృష్టం కలిసి వస్తుంది. ఆ రాశులను తెలుసుకుందాం.

వృషభ రాశివృషభ రాశి వారికి చతుర్గ్రాహి యోగం అదృష్టాన్ని ఇస్తుంది. ఈ యోగం వృషభ రాశి వారి ఆదాయ, లాభ గృహంలో జరుగుతుంది. దీని వల్ల మీ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. వృషభ రాశి వారికి నూతన ఆదాయ మార్గాలు కనిపిస్తాయి. కొత్త ఉద్యోగాన్ని లేదా వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఇది మంచి సమయం. వృషభ రాశి వారు మీ చదువులలో సానుకూల ఫలితాలను చూస్తారు. పెట్టుబడులు మీకు లాభాలను తెస్తాయి.మిథున రాశిచతుర్గ్రాహి యోగం మిథున రాశి వారికి సానుకూల ఫలితాలను ఇస్తుంది. మిథున రాశి వారి కెరీర్ వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. ఈ యోగం మిథున రాశిలో కర్మ గృహంలో జరగడం వల్ల మీరు పనిలోనూ, వ్యాపారం లోను పురోగతిని చూస్తారు.

# వాస్తు ప్రకారం.. ఇంట్లో రోజూ పాలు పొంగుతున్నాయంటే దానర్థం..



లక్ష్మీదేవి అనుగ్రహం, ధన సంపదల ఆశీర్వాదం పొందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అందుకోసం రకరకాల పూజలు, ప్రీతికరమైన పనులు చేస్తుంటారు. ఎంత కష్టపడినా ఆర్థిక విజయం, ప్రగతి లభించకపోవడానికి కారణం లక్ష్మీదేవి అసంతృప్తే అని ఆధ్యాత్మిక నిపుణులు చెబుతున్నారు. తెలిసి లేదా తెలియక మనం చేసే కొన్ని తప్పులు, అలవాట్ల వల్ల ఆమె కోపగించుకుని దరిద్రం, అశాంతి, ఆర్థిక సమస్యలను సృష్టిస్తుందని నమ్ముతారు.లక్ష్మీదేవి ఆశీర్వాదం పొందడానికి ఈ పద్ధతులు పాటించవచ్చు..శనివారం నాడు నల్ల కుక్కకు నూనె రాసిన బ్రెడ్ లేదా రొట్టె తినిపించడం వల్ల శని దోషాలు తొలగిపోతాయి. బుధవారం పేద పిల్లలకు ఆకుపచ్చ పెసరపప్పు దానం చేయాలి. అమావాస్య రాత్రి రావి చెట్టు కింద ఆవాల నూనె దీపం వెలిగించడం శుభకరం. ఇంట్లో ఉత్తర దిశలో అక్వేరియం ఏర్పాటు చేసుకోవడం మంచిది. లక్ష్మీదేవి ఇబ్బందులను సూచిస్తాయి.

# కేశంపేట ఏఈవో నిఖిల్ రెడ్డి ఉత్తమ ప్రతిభ పురస్కారం

★ అభినందించిన ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్,ఏఈఓ తేజ్ కుమార్

★ రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలి





**షాద్ నగర్ జనవరి27,వార్త పత్రిక:**నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి సమస్యలు లేకుండా కృషి చేయడంతో పాటు ఉత్తమ సేవలందించినందుకు గాను షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండల ఏఈవో నిఖిల్ రెడ్డి ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. గతంలో ఫరూక్ నగర్ మండల వ్యవసాయ శాఖ కార్యాలయం బూర్గుల క్లస్టర్ లో అగ్రికల్చర్(ఏఈవో) విధులు నిర్వహించిన సి.హెచ్.నిఖిల్ రెడ్డి ప్రొపెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ఎంఎస్సీ (అగ్రికల్చర్)లో గోల్డ్ మెడల్స్ సాధించాడు. ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్న నిఖిల్ రెడ్డిని ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ అభినందించారు.రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలి ఆకాంక్షించారు.

# రైతుల పంట మధ్య దళారుల పాలు కాకుండా చూడండి..

★ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ దేవిడ్ రాజ్

**భద్రాది కొత్తగూడెం :**జిసిసి లో పనిచేస్తున్న జిసిసి మేనేజర్లు, డిఆర్ డిపో సేల్స్ మెన్ లు మీరు పని చేస్తున్న గ్రామాల పరిధిలోని రైతులు పండిస్తున్న పంటల వివరాలు సేకరించి మధ్య దళారుల పాలు కాకుండా చూడవలసిన బాధ్యత మీ పైన ఉందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ దేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం నాడు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు ఐటీడీఏ సమావేశ మంది రంలో జిసిసి మేనేజర్లు, సేల్స్ మేన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రత్యేక శ్రద్ధతో జిసిసిని బలోపేతం చేయడానికి భద్రాచలంలో గిరి మాల్ట్ ను త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికల రూపొందిస్తున్నందున వారికి డి ఆర్ డిపో పరిధిలోని గ్రామాలలో రైతులు ఏం పంటలు పండిస్తున్నరో ఉదాహరణకు మినుములు, పెసలు, కందులు, జొన్నలు, మక్కలు, సజ్జలు అలాగే ఏలూరు గడ్డలు, బొద్దు కూర, పుట్టగొడుగులు, ఇప్ప పువ్వులు, అవిసె గింజలు, కరక్కాయలు ఇంకా అడవులలో దొరికే అటవీ ఫలాల వివరాలు సేకరించాలని అలాగే మధ్య దళారుల పాలు కాకుండా చూసి నేరుగా రైతుల ద్వారా గిరి మాల్లో అమ్మకాలు జరిపే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా మధ్య దళారులు మీ పరిధిలోని రైతుల వద్ద కొనుగోలు చేసినట్లు మా దృష్టికి వస్తే తప్పనిసరిగా సంబంధిత సేల్స్ మేన్ లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మీ పరిధిలో ఉన్న రైతుల వివరాలు వారు పండించే పంటలు మీ మండలానికి సంబంధించిన ప్రత్యేక అధికారి, ఐకెపి ఎపిఎం చర్చించుకొని నేరుగా రైతుల వద్దకు వెళ్లి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి గిరి మాల్ లో అమ్మకాలు జరిగే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డి ఎం జి సిసి సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, జిసిసి మేనేజర్లు జయరాజు, భూషయ్య, లక్ష్మణ్, పాపారావు సేల్స్ మేన్లు, జిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

★ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





**భద్రాద్రి కొత్తగూడెం :**రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పా ట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు,అశ్వరావు పేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు,ఇల్లందు మున్సిపాలిటీ పరిధి లో 24 వార్డ్ లకు ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగ లక్ష్మిమున్సిపల్ కమిషనర్ సుజాత, ఎన్నికల నోడల్ అధికారులు బాబురావు, త్రినాధ్ బాబు, రమేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**షాద్ నగర్ జనవరి27 :**కొందుర్గు ఎంపీడీవో ఆఫీస్ లో ఎంపిడివో సూపర్ ఇండెంట్ చేతుల మీదగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నూతన సంవత్సర క్యాలెండర్ను విడుదల చేశారు దాంతోపాటు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్యలు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోదీ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలిపినిచ్చాయని వారు తెలియజేశారు అందులో భాగంగానే ఈరోజు సమ్మె నోటీ ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు సంఘటిత అసంఘటిత కార్మికులందరికీ ఎనిమిది గంటల పని దినానికి గాను నెలకి 26 వేల వేతనంతో పాటు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ అమలు పరచాలని వారన్నారు నరేంద్ర మోడీ బిజెపిప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత కార్మికులను కర్షకులను రైతులను సంక్షేమాన్ని విస్మరించి బడా పెట్టుబడిదారులకు పారిశ్రామికవేతులకు ఊడియం చేస్తుందని వారు మండిపడ్డారు 40 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా విభజించి యావత్ కార్మిక లోకానికి తీవ్రమైన అన్యాయం చేసిందని వారు మండిపడ్డారు రైతులకు విత్తనాలు ఎరువులు సక్రమమైన పద్ధతిలో అందించక తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఉపాధి హామీ కూలీల నోటి కాడ కూడిన లాక్కొని మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి విబిజి రామిజీగా నామకరణం చేసి బలవంతంగా అమలు పరచాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు భారతదేశంలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడిదారులు ఆదాని అంబానీలు తప్ప కార్మికులు కర్షకులు పేదలు చిన్న వ్యాపారస్తులు చిన్న సన్న పరిశ్రమల యజమాన్యాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పన్నుల మీద పన్నులు మోపి యావత్ ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేస్తుంది నరేంద్ర మోడీ ప్రభుత్వం అని వారు దివ్యబట్టారు అందుకోసమే ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలన్నీ కూడా ఏకతాటిపై కొచ్చి పిలుపునివ్వడం జరిగిందని ప్రతి ఒక్క కార్మికులు కర్షకులు రైతులు పేదలు అందరు కూడా ఈ సమ్మెలో పాల్గొని సమ్మె జయప్రదానికై కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు బాగళ్ల నరసింహ మండల కార్యదర్శి సి సురేష్ మండల నాయకులు జి యాదయ్య పి జంగయ్య ఎన్ రాములు ఎండి రఫీ జంగయ్య చంద్రయ్య రాములు అనసూయ సత్యం యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

## అల్లిపల్లి లో జరుగు అల్లిపల్లి మధ్యమతల్లి పుణ్యక్షేత్ర మహోత్సవములకు ముఖ్యఅతిథిగా ప్రేమ పూర్వక ఆహ్వానం ఫాదర్ జోజి రాయ్.



**ఏలూరు జిల్లా :**
జనవరి 31 మరియు ఫిబ్రవరి 1, 2 తేదీలలో చింతలపూడి మండలంశ్రీ అల్లిపల్లి లో జరుగు అల్లిపల్లి మరియతల్లి పుణ్యక్షేత్ర మహోత్సవములకు ముఖ్య అతిథులుగా రావాలని గౌరవ శాసనసభ్యులు శ్రీ సొంగాశ్రీ రోషన్ కుమార్ గారికి ప్రేమ పూర్వక ఆహ్వానాన్ని అందించిన అల్లిపల్లి మరియతల్లి పుణ్యక్షేత్ర డైరెక్టర్ మరియు విచారణ గురువులు రేవ్.ఫాదర్. మరియ జోజిరాయ్ గారు.

## మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ సమేత భద్రకాళి వీరేశ్వర స్వామి వారి మహోత్సవాలకు ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన శాసనసభ్యులు రోషన్ కుమార్.





**ఏలూరు జిల్లా :**చింతలపూడి శాసనసభ్యులు కార్యాలయం చింతలపూడి లో మహా శివరాత్రి పర్వదినాన్ని 15.02.26 ఆదివారం నుంచి 19.02.26 గురువారం వరకు జరగబోతున్న శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవముల ఆహ్వాన పత్రికను గౌరవ శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉప్పునూతుల పుల్లరావు చైర్మన్ కొడవటి సత్తిరాజు పిన్నమనేని నాని గ్రామ పార్టీ అధ్యక్షుడు కనికల్లా శ్రీనివాస్ పొన్నగంటి మహి పాపోలు శ్రీనివాస్ ఉప్పునూతుల్లా వెంకటేశ్వరావు ఉప్పునూతుల్లా రాఘవేంద్రరావు ఉప్పునూతుల్లా శ్రీనివాస్ నడిపూడి శ్రీనివాస్ చిన్న కృష్ణ అనపర్తి వెంకటేశ్వరావు లు పాల్గొన్నారు.

## ఒకే ఫ్లైట్లో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చింతలపూడి నియోజకవర్గ సీనియర్ నాయకులు సూరారెడ్డి కలిసి ప్రయాణం చేస్తూ నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు

**ఏలూరు జిల్లా ::**
నియోజకవర్గంలోనిగన్నవరంలో దిగినవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ సిపి సీనియర్ నేత బివిఎస్ రెడ్డి మంగళవారం బెంగళూరు నుంచి ఒకే ఫ్లైట్లో గన్నవరం రావడం జరిగింది. ఈ మేరకు జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ పార్టీ పరిస్థితుల గురించి బివిఎస్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.



## చింతలపూడి తాసిల్దార్ డీఎల్ ప్రేమ ద్వారాకు ప్రశంసా పత్రాన్ని అందజేసిన ఏలూరు జిల్లా కలెక్టర్ వేట్రీసెల్వి.



**ఏలూరు జిల్లా**
చింతలపూడి తహసిల్దార్ డి. ఎల్ ప్రమద్వర,కి గణతంత్ర ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులు గా ప్రశంస పత్రాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది తాసిల్దార్ ఎల్ ప్రేమ ద్వారాకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీలో పిల్లలకు సోషల్ మీడియా బంద్

**శెట్టూరు జనవరి 27.**కూటమి ప్రభుత్వం ఆలోచనల అడుగులు ఆంధ్రప్రదేశ్లో 16 ఏళ్లలోపు పిల్లల కోసం సోషల్ మీడియా నిషేధం విధించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పిల్లల మానసిక ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఆస్ట్రేలియా అమలు చేస్తున్న 'అండర్-16' చట్టాన్ని అధ్యయనం చేస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ దావోస్ వేదికగా వెల్లడించారు. ఈ నిబంధన అమలైతే ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి యాప్ల వాడకంపై కఠిన ఆంక్షలు ఉంటాయి. నిబంధనలు పాటించని టెక్ సంస్థలపై భారీ జరిమానాలు విధించేలా ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోనుంది.

## రాష్ట్ర గతిని మార్చిన యువగళం.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు, జనవరి 27.** యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్??కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే లక్ష్యంగా యువగళం సాగిందని చెపుతూ, లోకేష్‌తో కలసి తాను కూడా పాదయాత్రలో నడిచిన రోజులను గుర్తుచేసుకున్నారు. 2023 జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర కొనసాగింది. లోకేశ్ పాదయాత్ర నిర్వహించిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఈ యాత్ర విజయానికి నిదర్శనంగా నిలిచిందన్నారు ఎంపీ పుట్టా మహేష్? కుమార్?. వైసీపీ ప్రభుత్వ, నాయకుల అరాచకాలు, దాడులతో రాష్ట్రం కల్లోలంగా మారిన పరిస్థితుల్లో ప్రజల్లో, పార్టీ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపి, 2024 ఎన్నికల్లో విజయానికి బాటలు వేసిన యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. ఈ యాత్ర స్ఫూర్తితో తామంతా నిరంతరం ప్రజల్లో ఉంటూ, రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములై పనిచేస్తామని చెబుతూ ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్?కు ఏలూరు ఎంపీ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

## చింతలపూడి తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఏలూరు జిల్లా :**
ఏలూరు జిల్లచింతలపూడిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక తాసిల్దార్ కార్యాల యం లో డిప్యూటీ తాసిల్దార్ షకీలున్నీసా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ బి రాంబాబు మరియు జడ్పీటీసీ ఎం నీరజ పాల్గొని జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరర్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నిశ్శబ్ద జీవక్రియ ఆరోగ్య సంక్షోభంలో భారతం

భారత దేశం నిశ్శబ్ద ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. నిశ్చల జీవనశైలి, జన్యుశాస్త్ర కారణాలతో పాటు మనం తీసుకునే ఆహార పదార్థాల వల్ల 'ఇన్సులిన్? నిరోధకత(ఇన్సులిన్ రెసిస్టెన్స్), జీవక్రియ సింద్రోమ్? (మెటబాలిక్ సింద్రోమ్?) లక్షణాలు కనిపిస్తాయి. మన సాధారణ ఆహారంలో అధికంగా రొట్టెలు,బియ్యపు అన్నం తినడం,బంగాళాదుంపలు తీసుకోవడం, సమోసాలు/బజ్జీలు/బిస్కెట్లు నమలడం, చక్కెరలతో కూడిన శీతల పానీయాలు తాగడం, మైదా పదార్థాలు తీసుకోవడం, బర్గర్? పిజ్జాలు ఇష్టపడడం, స్నాక్స్? నమలడం, స్వీట్లు తినడం లాంటివి తీసుకోవడంతో భారతీయులకు జీవక్రియ సంబంధ అనారోగ్యాలు అధికంగా బయట పడుతున్నాయి. దీని ఫలితంగా భారతదేశం "మధుమేహ కేంద్రంగా భారత్" లేదా "డయాబెటిస్ క్యాపిటల్ ఆఫ్ వరల్డ్"గా కీర్తించబడుతున్నది.

ఇన్సులిన్ నిరోధకత, జీవక్రియ సంక్షోభం అనగా ఏమిటి ?

శరీర కణాలు క్లోమం ఉత్పత్తి చేసే ఇన్సులిన్ హార్మోన్‌కు తక్కువ స్పందన చూపినపుడు ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. కండరాలు, కాలేయం,కొవ్వు లాంటి శరీర కణజాలాలు ఇన్సులిన్‌కు స్పందించనపుడు, రక్తంలో? కణాల్లోకి సులభంగా గ్లూకోజ్ చేరడం జరుగదు. దీని వల్ల క్లోమ గ్రంథి (ప్యాంక్రియాస్) అదనంగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తూ చివరకు ఆ హార్మోన్? సరిపోక రక్తంలో షుగర్ లెవల్స్ పెరిగి టైప్ - 2 మధుమేహం బయట పడుతుంది.ఇలాంటి అవాంఛనీయ పరిస్థితి ని "ఇన్సులిన్ నిరోధకత (ఇన్సులిన్? రెసిస్టెన్స్?)" అని, ఇది ఒక ప్రమాదకర జీవక్రియ రుగ్మతగా మారుతుంది. దీనినే "జీవక్రియ ఆరోగ్య సంక్షోభం (మెటబోలిక్? హెల్త్? క్రయసిస్?)" అని పిలుస్తున్నాం.

ఇన్సులిన్ నిరోధకత లక్షణాలు, కారణాలు, నివారణ మార్గాలు:

ఈ రుగ్మత వల్ల నిద్రలేమి, అలసట, బలహీనత, అధిక దాహం, ,ఏకాగ్రత లోపం, దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బందులు, ఆకలి పెరగడం లాంటి లక్షణాలు అధికంగా కనిపిస్తాయి. ఈ విధమైన జీవక్రియ సంక్షోభం ఫలితంగా డయాబెటిస్?తో పాటు ఊబకాయం (ఒబేసిటీ),గుండె జబ్బులు,స్త్రీలో హార్మోన్ల అసమతుల్యత, కాలేయ వ్యాధి (నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్) లాంటి ప్రాణాంతక అనారోగ్యాలు కలుగుతాయి. అధిక బరువు ఉండడం, కాలేయం/బొడ్డు కొవ్వు పెరగడం, శారీరక శ్రమ లేకపోవడం, నిష్క్రియాత్మక జీవన శైలి అలవడడం, అధిక మానసిక ఒత్తిడి గుప్పిట్లో చిక్కడం లాంటి కారణాల వల్ల జీవక్రియ ఆరోగ్య సంక్షోభానికి లేదా ఇన్సులిన్ నిరోధకతకు దారి తీస్తుంది. ఇన్సులిన్ నిరోధకత నివారణకు ప్యాకెట్ ప్రాసెస్డ్? ఫుడ్స్ నిలువ ఉంచిన ఆహారం, జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, కృత్రిమ చక్కెరలు, తీపి పాల ఉత్పత్తులు, రుచి కలిగిన పెరుగు, వేపుడు ఆహారం, చక్కెర పానీయా?లకు దూరంగా చక్కటి ఆరోగ్యకర ఆహార అలవాట్లను పాటించాలి. ప్రతి రోజు క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలి. శరీర బరువును తగ్గించుకోవడం, మానసిక ఒత్తిడికి ఆస్కారం ఇవ్వకపోవడం, నిద్రకు తగిన సమయం కేటాయించడం లాంటి జీవనశైలి మార్పులను పాటించాలి. ఆకు కూరలు, తృణధాన్యాలు, చిక్కుళ్ళు, కొవ్వు చేపలు, తగినంత ప్రోటీన్? ఆహారం, దాల్చిన చెక్క, సుగంధ ద్రవ్యాలు తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది.డిజిటల్ యుగపు యువత అసాధారణ జీవనశైలి, అవాంఛనీయ ఆహారపు అలవాట్లతో క్రమంగా జీవక్రియ ఆహార సంక్షోభం వైపు పయనిస్తున్నారు. దీని వల్ల తిరిగి కోలుకోలేని టైప్?-2 మధుమేహం బారిన పడడం జరుగుతున్నది. ఈ విషయాల గంభీరతను దృష్టిలో పెట్టుకొని తమ తమ జీవనశైలి ల్లో సకారాత్మక మార్పులు చేసుకుంటూ డయాబెటెస్?కు దూరంగా ఆరోగ్యకర జీవితాలను అనుభవిద్దాం. జీవక్రియ సింద్రోమ్? లేదా సంక్షోభానికి చరమ గీతం పాడుదాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా గర్జించిన 'పంజాబ్ కేసరి'

**(28 జనవరి "లాలా లజపతి రాయ్ జయంతి" సందర్భంగా)**

పంజాబ్, దుడుకే గ్రామంలో ఒక సాధారణ కుటుంబంలో మున్షీ రాధా కృష్ణ - గులాబ్ దేవి దంపతులకు 28 జనవరి 1865న జన్మించిన లాలా లజపతి రాయ్? చిన్ననాటి నుంచే తల్లితండ్రుల నుంచి ప్రేరణను పొంది దేశభక్తి, అంకితభావం, క్రమశిక్షణలతో పెరిగారు. స్వంత గ్రామంలో పాఠశాల విద్యను పూర్తి చేసి లాహోర్? ప్రభుత్వ కళాశాలలో న్యాయ పట్టా పొందారు. "ఆర్య సమాజ్? ఉద్యమం" నడిపిన స్వామి దయానంద్? సరస్వతి ప్రేరణతో సంఘ సంస్కర్తగా, జాతీయ భావాలను నరనరాన జీర్ణించుకున్నారు.

పంజాబ్ కేసరి – లాలా లజపతి రాయ్:

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రచయిత, దార్శనికుడు అయిన లాలా లజపతి రాయ్? ధైర్యసాహసాలు అనన్య సామాన్యమైనవి. బెంగాల్? విభజన, సహాయ నిరాకరణ, సైమన్ కమీషన్ వ్యతిరేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని వేల మంది సాధారణ ప్రజలను స్వతంత్ర పోరాటంలో పాల్గొనే విధంగా మేల్కొలిపారు."నా శరీరంపై తెల్లోడి ప్రతి దెబ్బ బ్రిటీష్? పాలన శవపేటికకు మేకులు అవుతాయి" అనే వాక్యం లాలా లజపతి రాయ్? దేశభక్తి, భరతమాత స్వేచ్ఛలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. స్వయం పాలన కోసం "స్వదేశీ ఉద్యమం"లో పాల్గొన్న లాలా లజపతి రాయ్ తన మిత్రులు బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్‌లతో కలిసి "లాల్-బాల్-పాల్" అనే పేరుతో త్రయంగా పోరాటాలు కొనసాగించారు.

సంఘ సంస్కర్త, ప్రముఖ రచయిత:

స్వతంత్ర పోరాటంతో పాటు ప్రముఖ రచయితగా "యంగ్ ఇండియా", "ఇంగ్లాండ్స్? డెట్ టు ఇండియా", "ది స్టోరీ ఆఫ్? మై డిపోర్టేషన్" అనే పుస్తకాలు రచించారు. దీనికి తోడుగా విద్య ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అవగాహన, మహిళా సాధికారత లాంటి సంఘ సంస్కరణ యజ్ఞాల్లో సమిధగా సేవలు అందించారు. అంతే కాకుండా "పంజాబ్ నేషనల్ బ్యాంక్", "గులాబ్ దేవి స్మారక ఆసుపత్రి", "సర్వెంట్స్ ఆఫ్ ది పీపుల్స్ సొసైటీ" లాంటి సంస్థలను ప్రారంభించి స్థానికపు మెప్పుపొందారు.

లాలా లజపతి రాయ్ జయంతి-2026:

28 జనవరి 2026న నిర్వహించుకుంటున్న లాలా లజపతి రాయ్ జయంతి ఉత్సవాల్లో యువతరానికి ఆయన జీవిత విశేషాలను వివరించడం లేదా పోటీలు నిర్వహించడం, నివాళులు అర్పించడం, సదస్సుల నిర్వహణ, పబ్లిక్ ?ర్యాలీలు లాంటి కార్యక్రమాలు అనేకం చేయవచ్చు. స్వతంత్ర భారత చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయంగా లాలా లజపతి రాయ్ నిలుస్తున్నారు. వారి ఆదర్శ, నిస్వార్థ, త్యాగమయ జీవితం నేటి భారతీయులకు, ముఖ్యంగా యువభారతానికి దారి దీపం కావాలని ఆశిద్దాం, ఆయన జీవితం నుంచి స్ఫూర్తిని పొందుదాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# నేషనల్ హీరో ఫీల్ఢ మార్షల్ కె ఎం కరియప్ప

**(28 జనవరి "ఫీల్డ్ మార్షల్ కె ఎం కరియప్ప జయంతి" సందర్భంగా)**

15 జనవరి 1949 రోజున స్వతంత్ర భారత సైన్యానికి తొలి ఇండియన్ కమాండర్-ఇన్-చీఫ్‌గా నాటి బ్రిటీష్ అధికారి జనరల్ ఫ్రాన్సిస్ రాయ్ బుచ్చర్ నుంచి బాధ్యతలు తీసుకున్న అత్యంత ధైర్యశాలి లెఫ్టినెంట్ జనరల్ కొండెర మదల కరియప్ప తదనంతరం అత్యంత అరుదైన ఫీల్డ్? మార్షల్? అనే 5-నక్షత్రాల ర్యాంకును కూడా పొందడం విశేషం. భారత మిలటరీ చరిత్రలో ఇదే ర్యాంకును మనిక్ షా కూడా పొందడం జరిగింది. కర్నాటక రాష్ట్ర కొందరు జిల్లాలోని మదికేరి గ్రామంలో 28 జనవరి 1899న జన్మించిన కె ఎం కరియప్ప పాఠశాల విద్యను గ్రామంలో పూర్తి చేసి చెన్నై ప్రసిడెన్సీ కళాశాలలో గ్రాడ్యుయేషన్? పట్టా పొందారు.

ఆర్మీ ఆఫీసర్‌గా సేవలు:

చెన్నై ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన సమయంలోనే ఆర్మీలో చేరాలనే కోరిక కలగడం, ఇండోర్? డాలీ కెడెట్? కాలేజీలో శిక్షణకు ఎంపిక కావడం, అనంతరం ప్రథమ ప్రపంచ యుద్ధం ముగుస్తున్న సమయంలో బ్రిటీష్ ఇండియన్?? ఆర్మీలో రెండవ లెఫ్టినెంట్?గా కమీషన్? పొంది మిలటరీ అధికారిగా కర్నాటక్? ఇన్?ఫాంట్రీలో సేవలు చేయడం ప్రారంభించారు. తర్వాత ఇతర రెజిమెంట్లకు మారుతూ చివరన రాజ్?పూత్? రెజిమెంట్లో శాశ్వత అధికారిగా విధులు నిర్వహించారు. ఇండియన్? మిలటరీ అధికారిగా వివిధ హోదాల్లో అమూల్య సేవలు అందించి, 1947 ఇండో-పాక్? లాంటి పలు యుద్ధాలు, విదేశీ సైనికులతో ఘర్షణల్లో తనదైన నాయకత్వ లక్షణాలను ప్రదర్శించి దేశానికి అపూర్వ విజయాలను అందించారు. మూడు దశాబ్దాలు ఇండియన్ ఆర్మీలో స్వతంత్ర భారత తొలి అత్యున్నత అధికారి కమాండర్-ఇన్-చీఫ్‌గా సేవలు అందించి పదవి విరమణ పొందారు. అనంతరం 1953-56 మధ్య ఆస్ట్రేలియా-న్యూజిలాండ్‌లో భారత హై కమీషనర్?గా నియమించబడి తనదైన ముద్రను వేశారు 1986లో భారత ప్రభుత్వం ఫీల్డ్ మార్షల్ ర్యాంకుతో కరియప్పను గౌరవించింది. పదవి విరమణ పొందిన తర్వాత మాజీ సైనికుల సంక్షేమాన్ని తలచి వారి పేరున ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి సైనికుల హితవరిగా ఖ్యాతిని గడించారు. స్వతంత్ర భారత మిలటరీని శక్తివంతంగా మార్చడానికి గట్టి పునాదులు వేసిన "నేషనల్? హీరో" ఫీల్డ్ మార్షల్ కె ఎం కరియప్ప దేశభక్తికి, అంకిత భావానికి మనందరం సలామ్ చేద్దాం, వారి ధైర్యసాహసాలకు "జై జవాన్?" అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదిద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# కార్మికులలకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు పోరాటం ఆగదు: సిఐటియు

**రాయదుర్గం జనవరి 27**దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గానికి నష్టం కలిగిస్తూ కార్పొరేట్లకు కార్మికులను బానిసలుగా మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని సిఐటియు నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కార్మికులతో కలిసి ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెలో రాయదుర్గం మున్సిపల్ కార్మికులు కూడా పాల్గొంటున్నామంటూ తెలియజేస్తూ మున్సిపల్ కమిషనర్ గారికి సమ్మె నోటీసును అందజేయడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిబ్రవరి 12వ తేదీన కార్మికుల తలపెట్టిన సమ్మె ర్యాలీకి అనుమతులు ఇవ్వాలని కోరుతూ పోలీసు వారికి ఒక వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తీసుకొచ్చిన 'లేబర్ కోడ్స్' ను ది.21.11.2025 వ తేది నుండి దేశవ్యాపితంగా అమలు చేయడానికి ఉత్తర్వులు జారీచేసిందని,కార్మికుల ప్రయోజనాలకు ఈ లేబర్ కోడ్స్




విఘాతం కల్గించి పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చుతాయని. కార్మికులు బేరసారాలాడే శక్తిని నిర్వీర్యం చేయడం, యూనియన్లు పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును నిరాకరిస్తాయని పనిగంటలు పెంపు, మహిళలతో రాత్రి షిఫ్టులందు పనిచేయాలనే విధానాలు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టబద్ధమైన హక్కులను నిరాకరిస్తున్నాయి. కోట్లాది మంది కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్కోడ్స్ కు మన రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బలపరచడం రాష్ట్రంలో ఉన్నటువంటి కార్మికులకు తీరని ద్రోహం




చేసినట్లేనని మండిపడ్డారు.ఈ నేపథ్యంలోనే 12. 2. 2026 వ తేది లేబర్కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాపిత ఒక రోజు సమ్మెలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు మధు మరియు మున్సిపల్ యూనియన్ నాయకులు రాము తిప్పేస్వామి మల్లేష్ ఆదిలక్ష్మి సిద్ద ఎర్ర స్వామి విజయ్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## చింతలపూడి మండలం శెట్టి వారి గూడెం లో స్మశాన వాటిక అక్రమంలో తొలగించి సర్వే రాళ్లు ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే ఎంపీ రెవెన్యూ కు ధన్యవాదాలు తెలిపిన బీసీ మరియు వేరే కులస్తులు.

**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా చింతలపూడి మండలం వెంకటాపురం మాజీ సర్పంచ్ ఆది సత్యనారాయణ బీసీ కులస్తులు ఆనంద్ మాట్లాడుతూ ..ఇటీవల కొన్ని తరాల నుండి మా శెట్టివారిగూడెంలో స్మశాన వాటిక సమస్య ఉండేది మా గ్రామం నుండి







బీసీ కులాలు వేరువేరు కులాలు అందరం కలిసి ఎమ్మెల్యే దగ్గరకు ఎంపీ దగ్గరకు ఎమ్మార్వో దగ్గరకు వెళ్లి సమస్యలు వివరించాము దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఎంఆర్ఓ కు సిఫార్సు చేశారు దీంతో గ్రామంలోనికి సర్వర్ ను పంపిచి ఆక్రమణలు తొలగించి సర్వే రాళ్లు ఏర్పాటు చేశరు సమస్యను తీర్చారు అలాగే చింతలపూడి ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లిస్మశాన వాటికకు ప్రభుత్వ నుంచి అభివృద్ధి చేయించాలని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు అలాగే గ్రామంలో చెరువులు కూడా ఆక్రమణల నుంచి తొలగించి చెరువు శుభ్రం చేయించాలని చెరువు లో చేపలను వేసుకొని జీవనోపాధికై జీవిస్తామని ఎమ్మెల్యేకి తెలియజేశారు దీంతో సానుకూలంగా స్పందించారు ఇటువంటి మంచి పనులు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే రోషన్ కుమార్ కి పిసి కులస్తులు ఎమ్మెల్యే రోషన్ కుమార్కు చాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చారు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ కు రెవెన్యూ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రపంచ అతి పెద్ద గిరిజన వేడుక : సమ్మక్క సారలమ్మ జాతర

## (28 జనవరి "మేడారం గిరిజన జాతర ప్రారంభోత్సవం" శుభ సందర్భంగా)

కుంభమేళ తర్వాత అత్యధిక భక్తులు హాజరయ్యే గిరిజన జాతరను "మేడారం లేదా సమ్మక్క - సారలమ్మ జాతర"గా పిలుస్తాం. దీనినే "తెలంగాణ కుంభమేళ" అని కూడా నామకరణం చేస్తున్నారు. 1996లోనే తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. పూర్వ వరంగల్? జిల్లా, ప్రస్తుత మురుగు జిల్లా, తాడ్వాయా మండల కేంద్రానికి 14 కిమీ దూరంలోని మేడారం గ్రామంలో రెండేళ్లకోసారి ఈ గిరిజన జాతర పెద్ద ఎత్తున జరుగుతుంది. ఈ జాతరకు హాజరైనా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో బెల్లాన్ని బంగారంగా సమర్పించడం, జంపన్న వాగులో స్నానాలు చేయడం పరిపాటి అయ్యింది. కులమతాలు అతీతంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే గిరిజన వనజాతర రోజు రోజుకు భక్తుల వరదలు పెరుగుతున్నాయి. దాదాపు 10 కోట్ల జనులు హాజరు అవుతారని గమనించిన తెలంగాణ ప్రభుత్వం రూ: 100 కోట్లు వెచ్చించి భారీ నిర్మాణాలు, మౌలిక వసతులు కల్పించడానికి పూనుకోవడం ముదావహం.

వన్యమృగాల మధ్య దొరికిన దైవాంశ సంభూతురాలు సమ్మక్క:
కోయ తెగకు చెందిన సమ్మక్క భర్త పగిడిద్ద రాజు, కుమార్తెలు సారలమ్మ (నాగులమ్మ), కుమారుడు జంపన్న, అల్లుడు గోవింద రాజులకు ప్రత్యేక గద్దెలు నిర్మించి పూజలు నిర్వహిస్తారు. కోరిన కోర్కెలు తీర్చి, రక్షించే దేవతలుగా వీరిని కొలుస్తారు. క్రీ. శ. 1260 నుంచి 1320 వరకు ఓరుగల్లును పాలించిన చక్రవర్తి ప్రతాపరుద్రుడి కాలం నుంచి ఈ జాతర జరుగుతున్నట్లు పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. మేడారం ప్రాంతాన్ని కాకతీయ రాజుల సామంతరాజుగా పగిడిద్ద రాజు పాలించే వారు. పూర్వ కరీంనగరం జిల్లా, జగిత్యాల ప్రాంతాన్ని పాలించిన మేడరాజు మేనల్లుడు పగిడిద్దరాజు. మేడరాజుకు అడవిలో పుట్ట మీద కేరింతలు కొడుతూ పాప రూపంలో సమ్మక్క కనిపించింది. సమ్మక్కకు రక్షణగా పులులు కాపలా కాస్తూ, సింహాల నుంచి రక్షించాయని, అందువల్ల ఆమెను దైవాంశ సంభూతురాలిగా భావించారు. సమ్మక్క వివాహం మేడారం ప్రాంత రాజైన తన మెనల్లుడు పగిడిద్దరాజుతో చేసారు. సమ్మక్క, పగిడిద్ద రాజు దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు.

కాకతీయ రాజులతో గిరిజన రాజుల వీరోచిత పోరాటం:
నాటి కాలంలో వరుసగా 3, 4 ఏండ్ల పాటు మేడారం అనావృష్టితో కరువు కోరల్లో చిక్కుతుంది. అక్కడి ప్రజలు కాకతీయ రాజులకు పట్టం కట్టలేక పోయారు. దానితో కోపించిన కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడు మేడారం సామంతరాజు పగిడిద్ద రాజుపై కోపంతో మాఘ శుద్ధ పౌర్ణమి రోజు మైదారంపై దండయాత్రకు సైన్యాన్ని పంపించారు. కాకతీయ సైన్యానికి ఎదురుగా పగిడిద్ద రాజు, సమ్మక్క, సారలమ్మ, నాగులమ్మ, జంపన్న, గోవిందరాజులు సంపెంగ వాగు వద్ద నిలబడి భీకర పోరాటం చేశారు. ఈ పోరాటంలో సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు వీరమరణం పొందగా, ఓటమి అవమానాన్ని తట్టుకోలేదు సంపెంగ వాగులోకి దూకి జంపన్న మరణించాడు. గోదావరి నదికి ఉపనదిగా సంపెంగ వాగు పారుతోంది. నాటి నుంచి సంపెంగ వాగును జంపన్న వాగ అని పిలవడం జరుగుతోంది. ఇద్దరు కుమార్తెలు సారలమ్మ, నాగులమ్మ, కుమారుడు జంపన్న, అల్లుడు గోవిందరాజులు మరణించారనే వార్త విన్న తల్లి సమ్మక్క ఆవేశంతో ఈటెలు, బళ్ళాలు పట్టి కాకతీయ సైన్యాన్ని కాకవికలం చేసింది. ఈ పోరులో వెనుక నుంచి సమ్మక్కను కాకతీయ సైనికులు పొడవగా, క్రితపు ధారలతో యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్ట వైపు వెళ్లి, వెంట వెళ్లిన తన వారికి సహితం దొరక్కుండా చిలుకలమ్మ గుట్ట వద్ద అదృశ్యం అయ్యింది. ఆమె అదృశ్యం అయిన చోట పసుపు, కుంకుమతో కూడిన కుంకుమ భరిణ దొరకడంతో దానిని సమ్మక్క దేవతగా భావించడంతో జరుగుతున్నది.

తెలంగాణ కుంభమేళ ప్రధాన ఘట్టాలు:
ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించబడే వనదేవతల మేడారం జాతర ప్రధానంగా 4 రోజుల పాటు మహా ఉత్సవంగా జరుగుతోంది. 2026లో జనవరి చివరి వారంలో ప్రారంభం అయ్యే వనదేవతల పూజల్లో పలు ఘట్టాలు ఉంటాయి. 14 జనవరి 2026 రోజు గుడి మెలిగె పండుగ రూపంలో వనదేవతలకు ధూపదీప నైవేద్యాలతో పూజలు చేస్తారు. 21 జనవరి రోజున మండమెలిగె పండుగ పాటిస్తారు. 27 జనవరి రోజున మహబూబాబాదు జిల్లా నుంచి పగిడిద్దరాజు, కన్నెపల్లి నుంచి జంపన్న మేడారం పయనమై గద్దెలపై కొలువు తీరుతారు. జనవరి 28 రోజు కన్నెపల్లి నుంచి సారలమ్మ, కొండాయి నుంచి గోవిందరాజు, పూనుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులు గద్దెలపై కొలువుతీరుతారు. 29 జనవరి రోజు చిలుకలమ్మ గుట్ట నుంచి కుంకుమ భరిణె రూపంలో సమ్మక్క దేవతను కోయ పూజారులు, భక్తుల పూనకాలు, శివసత్తుల విన్యాసాల నడుమ తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. జనవరి 30 రోజున భక్తులు నిలువెత్తు బంగారాన్ని (బెల్లాన్ని) మొక్కులుగా గద్దెల వద్ద సమర్పిస్తారు. 31 జనవరి రోజు దేవతలు తిరిగి వనప్రవేశం చేయడంతో జాతర వేడుకలు ముగుస్తాయి. 04 ఫిబ్రవరి 2026 రోజు తిరుగువారం పండుగతో గిరిజ ఉత్సవాలు అధికారికంగా సమాప్తం అవుతాయి. తెలంగాణతో పాటు ఆంధ్ర, మహారాష్ట్ర, ఎంపీ, ఒడిసా, చత్తీస్‌ఘడ్ జార్ఖండ్ లాంటి పలు రాష్ట్రాల నుంచి దాదాపు 10 కోట్ల మంది భక్తులు హాజరు కావచ్చని అంచనా వేస్తున్నారు. సమస్త గిరిజనుల సమారాధ్య వనదేవతలు, కష్టాలను కడతేర్చే కలియుగ దైవాలుగా. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవులుగా నేడు దేశవ్యాప్తంగా పేరొందింది మన అతి పెద్ద మేడారం సమ్మక్క-సారలమ్మ గిరిజన జాతర. సుశిక్షితులైన కాకతీయ సేవలకు ఎదురుగా వీరోచితంగా పోరాటం కొనసాగించి ముప్పు తిప్పలు పెట్టడం చూసిన ప్రతాపరుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. ఈ తెలంగాణ కుంభమేళాను చేరి వనదేవతల దీవెనలు పొంది ఆయురారోగ్య సంపదలను పొందాలని కోరుకుందాం.

డాక్టర్‌బుర్ర మధుసూదన్ రెడ్డి

# విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఆర్టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అధ్యక్షతన పాలకమండలి సమావేశం

**విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఆర్టీసీ సేవలపై బోర్డు మీటింగ్.- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన పాలక మండలి సమావేశానికి హాజరైన ఆర్టీసీ ఎండీ, ఆర్టీసీ జోనల్ చైర్మన్లు, బోర్డు డైరెక్టర్లు..**
**- కీలక అంశాలపై చర్చలు..**
**- వివిధ సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాల వినతి..**







**ఏలూరు జిల్లా :** ఆర్టీసీ సేవల విస్తరణ, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందింపు, ఉద్యోగుల సంక్షేమం, ఆదాయ మార్గాల పెంపు తదితర అంశాలపై మంగళవారం విజయవాడ ఆర్టీసీ హౌస్ (ప్రధాన కార్యాలయంలో) ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, కృష్ణ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ రావు అధ్యక్షతన బోర్డు మీటింగ్ నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు (ఐపీఎస్), ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, జోనల్ చైర్మన్లు రెడ్డి అప్పల నాయుడు (విజయవాడ జోన్), సురేష్ రెడ్డి (నెల్లూరు జోన్), పూల నాగరాజు (కడప జోన్), ఆర్టీసీ డైరెక్టర్లు జె. నివాస్ ((IAS) , మీనా ముకేష్ కుమార్ (IAS) , జి.వి. రవివర్మ, ఎన్.సుధాకర్ రావు లక్ష్మీ నారాయణ మిశ్రా ((IAS) , భాను ప్రతాప్ సింగ్ భదోరియా ((IAS) తదితరులు పాల్గొన్నారు. ఏపీఎస్ ఆర్టీసీని ఆర్థికంగా సమర్థవంతంగా మారుస్తూ, సామాన్య ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు. గత ప్రభుత్వంలో పాలక మండలి తీసుకున్న నిర్ణయాలను సమీక్షించడంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంలో తీసుకోవాల్సిన భవిష్యత్తు కార్యక్రమాలపై బోర్డు సమావేశంలో చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గత ఏడాది ఆర్టీసీ బోర్డు ఏర్పాటైన క్రమంలోనే 3 వ సమావేశం ఈరోజు నిర్వహించామని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు తెలిపారు.. విద్యుత్ బస్సులపై చర్చ.రాష్ట్రంలో ఇకపై విద్యుత్ బస్సులే నడపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే అంశాన్ని పలుమార్లు అధికారుల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటికిప్పుడు ఆర్టీసీ లో విద్యుత్ బబ్బులు నడపడం సాధ్యం కాదనే అభిప్రాయం ఉద్యోగుల నుండి వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో విద్యుత్ బస్సుల నిర్వహణ బాధ్యతలు, బస్సుల్లో ఉద్యోగులు ఆర్టీసీ నుండి ఉండాలని డిమాండ్ నెలకొంది. ఉచిత విద్యుత్ బస్సు పథకం అమలుకు ఉద్యోగ నియామకాలు చేపడితేనే సాధ్యమవుతుందన్నారు. దీని పైన బోర్డు సమావేశంలో చర్చించి ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నాము. ఆర్టీసీ లో విద్యుత్ బస్సుల నిర్వహణకు చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటుకు ఆర్టీసీ స్థలాలను, మరోవైపు పీపీపీ విధానంలో ఆర్టీసీ స్థలాలను అభివృద్ధి చేయడం, బస్టాండ్ల అభివృద్ధి, బస్ స్టేషన్ ల నిర్వహణ వంటి పలు అంశాలపై ఈరోజు చర్చించారు.గత బోర్డు నిర్ణయాలపై సమీక్ష.గత వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీ పాలకమండలి తీసుకునే నిర్ణయాలను సమీక్షించారు. గత పాలక మండలి అద్దెబస్సుల వ్యవహారంలో ఇష్టం వచ్చినట్లుగా నిర్ణయాలు తీసుకున్నారు. అద్దె బస్సుల లీజు పరిమితులను నిబంధనలకు విరుద్ధంగా పెంచడంతో పాటు యజమానులకు లబ్ది చేకూరేలా తీసుకున్న నిర్ణయాలతో ఆర్టీసీకి నష్టం చేకూరింది. సుమారు 200 బస్సుల యజమానులకు లబ్ది చేకూరిందనేది ప్రస్తుత పాలకమండలి అభిప్రాయంగా ఉంది. వీటిపైన సమీక్షించారు. వాస్తవాలను నిర్ధారించడంతో పాటు చర్చల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నారు అని తెలిపారు ఉద్యోగ నియామకాలు చేపట్టాలి.ఆర్టీసీలోని వివిధ కేటగిరీలో ఉన్న 9 వేల పైచిలుకు ఖాళీలను భర్తీ చేసేలా పాలక మండలి ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నారు. ఆర్టీసీ లో నిలిపేసిన కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఆర్టీసీ లో ఆర్టీసీ కార్మికులకు వచ్చే పెన్షన్ వల్ల బయట పెన్షన్ రావడం లేదు. దీని మీద కూడా ప్రభుత్వానికి సిఫారసు చేశాము. ఆర్టీసీ కీ కొత్త భవనాలు ఏర్పాటుకు బోర్డు ఆమోదం తెలిపింది. విజిలెన్స్ అనేది ఆర్టీసీ లో చాలా అవసరం. భవిష్యత్తులో కార్గో ఆర్టీసీ లో కీలకం కానున్నాయి. ఆర్టీసీ క్రమశిక్షణతో నడుస్తున్నాయి. ఆర్టీసీ లో ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగింది. ప్రధానంగా కార్మికుల సమస్యలు తీసుకున్నాము. ఆర్టీసీ లో అపరిమిత వైద్యం కొనసాగాలి. ఆర్టీసీలో ఉద్యోగుల విలీనానికి ముందున్నది అపరిమిత వైద్య సదుపాయం. రిఫరల్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కోరింది. చైర్మన్, వైస్ చైర్మన్, జోనల్ చైర్మన్లతో పాటు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బృందం వినతి పత్రం అందజేసింది. ఎస్.ఆర్, బీ.ఎస్, ఎస్.బీ.టి బకాయిల చెల్లింపు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భద్రత తదితర 22 సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

# ఆకట్టుకున్న ప్రగతి శకటాలు ప్రదర్శన ఏలూరు జిల్లా కలెక్టర్ వేట్రీసెల్వి





**ఏలూరు జిల్లా :**77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు-2026 సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో సోమవారం వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాల ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యద్వారా అనుకున్న లక్ష్యాలను సాదించగలమంటూ విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను తెలియజేసే విధంగా విద్యాశాఖ రూపొందించిన శకటం, దేశానికీ వెన్నుముక రైతన్న అంటూ రైతు సంక్షేమాన్నికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలియజేస్తూ ప్రైమరీ సెక్టార్సు ( వ్యవసాయం, మత్స్య శాఖ, డైరీ, అటవీ శాఖ) శకటం ప్రజలను ఆకట్టుకుంది. అర్హులైన ప్రతీ పేదవాడికి స్వంత ఇళ్లు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని తెలియజేస్తూ గృహనిర్మాణ శాఖ రూపొందించిన శకటం, మహిళా సాధికారతకు అద్దం పడుతూ.రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికా అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేస్తూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సాంఘిక సంక్షేమ శాఖ, బిసి ఒ మైనార్టీ వెల్ఫేర్ శాఖలు ప్రదర్శించిన ప్రగతి రథం ప్రజలను ఆకట్టుకున్నాయి. విపత్తు, అత్యవసర సమయంలో తీసుకుంటున్న చర్యలుపై రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవలు నివారణకు తీసుకుంటున్న చర్యలపై అగ్నిమాపక శాఖ రూపొందించిన శకటాలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. జిల్లా వాటర్ మేనేజ్మెంట్ ఏజెన్సీ( డ్వామా)ఒ గ్రౌండు వాటర్ శకటం, పోలీసు డిపార్ట్మెంటు శకటం, ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంటు ఏజెన్సీ (ఐటిడిఏ) కె ఆర్ పురం మొత్తం ఏమినిది శకటాలు అద్భుతంగా ప్రదర్శించారు. బహుమతులు పొందిన శకటాలుదేశానికీ వెన్నుముక రైతన్న అంటూ రైతుసంక్షేమంపై ప్రైమరీ సెక్టర్ (వ్యవసాయ, సాంఘిక సంక్షేమ శాఖ, బిసి ఒ మైనార్టీ వెల్ఫేర్) రూపొందించిన శకటానికి విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూ విద్యా శాఖ రూపొందించిన శకటాలకు ప్రధమ బహుమతి లభించింది. ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంటు ఏజెన్సీ (ఐటిడిఏ) కె ఆర్ పురం ద్వితీయ బహుమతి, గృహనిర్మాణ శాఖ తృతీయ బహుమతి లభించింది.ప్రధమ బహుమతి మెమొంటోలను జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా కు, ద్వితీయ బహుమతి ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంటు ఏజెన్సీ (ఐటిడిఏ) కెఆర్ పురం అధికారులకు, తృతీయ బహుమతి జిల్లా గృహనిర్మాణశాఖ పిడి జి.సత్యనారాయణ లకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ లు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు జుత్తిగ నాగరాజు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, అదనపు ఎస్పీ నక్కా సూర్య చంద్రరావు, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ చిత్రకళా ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం



**సిద్ధవటం జనవరి 27**
జిల్లాలోని ఆయా ప్రాంతాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష కింద పనిచేస్తున్న పార్ట్ టైమ్ చిత్రకళా ఉపాధ్యాయులు నలుగురు కి ఉత్తమ చిత్రకళా ఉపాధ్యాయు లుగా అవార్డులు అందుకున్నారు. బద్వేలి చిన్న వెంకటయ్య (బద్వేల్ ) పరదేశి ఓపన్న(యర్రగుంట్ల) జ్వాల ప్రభాకర్ రావు (మైదుకూరు) బోయినపల్లి గురవయ్య(సికె దిన్నె) అనే చిత్రకళా పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కడపలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో ఏపిసి ప్రేమంత్ కుమార్ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు.వీరిని పలువురు పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్య సేవ, అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.



**ఏలూరు, జనవరి 27 :** "నియోజకవర్గంలో పలు అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నిత్యం బాధిత కుటుంబాలకు అందచేస్తు న్నారు. మంగళవారం ఉదయం దుగ్గిరా ల్లోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పెదవేగి మండలం గార్లమడుగు గ్రామానికి చెందిన బలుసు రోజా గారికి మంజూరైన రూ.70 వేల రూపాయల సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కును, గార్లమడుగు గ్రామానికి చెందిన కన్నిగంటి హరినాథ్ బాబు కి మంజురైన రూ.41, 084/- రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి వారంతా కృతజ్ఞతలు తెలిపారు.."పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను పలు ఆహ్వాన పత్రికలను అందించారు.ఈ సందర్భంగా పలు గ్రామాలనుంచి వచ్చిన ప్రజల నుంచి వినతుల స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# లింగపాలెం మండలం బాదాల గ్రామపంచాయతీ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుడు పంపిణీ చేసిన చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్




**ఏలూరు :** చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ చేతుల మీదుగా చింతలపూడి మరియు లింగపాలెం మండలాలకు చెందిన 5 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు శాసన సభ్యుల వారి క్యాంపు కార్యాలయం చింతలపూడి లొ రు. 3,95,858 లక్షల రూపాయల విలువ గల చెక్కులను మండల అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు మరియు సీఎంఆర్ఎఫ్ అప్లికేషన్ పెట్టేటప్పుడు తీసుకున్న రిఫరీలతో కలసి చెక్కులను అందించారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంతో పారదర్శకంగా అందిస్తున్నందుకు శాసనసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గరిమల చలపతిరావు. బాధరాల సర్పంచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


# ఏలూరు జిల్లాలో జనవరి 30 మరియు 31వ తేదిన కోకో కాంక్లేవ్ -- 2026



**ఏలూరు, జనవరి, 27 :** రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సు ఈనెల 30, 31 వ తేదీలలో ఏలూరు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉద్యానవన శాఖాధికారి సాజా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీ ఉదయం ఏలూరు చింతలపూడి రోడ్డులోని బాలాజీ గార్డెన్స్ ఫంక్షన్ ఫంక్షన్ హాలులో ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, 31వ తేదీ వరకు జరుగుతుందన్నారు. కోకో సాగు విస్తరణ అభివృద్ధి, నాణ్యత ప్రమాణాలు, ప్రాసెసింగ్, కోకో సాగులో భాగస్వామ్యం, రైతులకు నిపుణుల సలహాలు, ఆధునిక సాగు విధానాలు ఒ సాంకేతిక పరిజ్ఞానం మరియు అధిక ఉత్పత్తి, నాణ్యత పెంపు పై అవగాహన, అంతర్జాతీయ మార్కెటింగ్ అనుసంధానం వంటి అంశాలపై కోకో కాంక్లేవ్ లో విస్తృతంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన విభాగానికి చెందిన జాతీయ సంస్థల డైరెక్టర్లు / అధిపతులు , పరిశోధనా సంస్థలు మరియు సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ (జశీజు) ప్రతినిధులు మరియు ప్రముఖ జాతీయ బ్యాంకు ప్రతినిధులు పాల్గొంటారన్నారు. రాష్ట్ర స్థాయి సదస్సులో కోకో రైతులు, కోకో ప్రాసెసింగ్ పెట్టుబడి దారులు, కోకో అభ్యుదయ రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాజా నాయక్ విజ్ఞప్తి చేశారు.

# రైతులకు ఉద్యానవన శాఖ మరింత దగ్గర కావాలి: కాకర్ల నాగార్జున





**చిట్వేలి జనవరి 27 :** మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల్ పార్టీ అధ్యక్షులు కాకర్ల నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు మరింత చేరువగా ఉండి సేవలు అందించాలని సూచించారు. పంటలకు ఏ దశలో ఏ మందులు వాడాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే కూటమి ప్రభుత్వం తరపున రైతులకు అందుతున్న వివిధ సంక్షేమ పథకాలు, సబ్సిడీ రూపంలో లభిస్తున్న సాయంపై పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. అధికారులు ప్రజలతో మమేకమై పనిచేస్తే ప్రభుత్వం?కు మంచి పేరు వస్తుందని, రైతులకు కూడా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిలక్ వర్మపై రోహిత్ శర్మ ప్రశంసలు..



ఏ టీమ్ నుంచైనా ఎక్కువ మంది సీనియర్ ప్లేయర్స్ రిటైర్ అయిపోతే కొంత బ్యాలెన్స్ తప్పుతుంది. కానీ ఇండియా టీ20 టీమ్‌కి ఆ సమస్య రాలేదు. రోహిత్, కోహ్లీ, జడేజా రిటైర్మెంట్ సమయానికి చాలా మంది యంగ్ ప్లేయర్స్ ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నారు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకున్నారు, స్టార్స్ ప్లేయర్స్‌గా ఎదిగారు. ఈ లిస్టులో యంగ్ సెన్సేషన్ తిలక్ వర్మ ఒకడు. ఈ తెలుగు కుర్రాడు చేజింగ్‌లో మాస్టర్ అనిపించుకున్నాడు. అతని మొత్తం యావరేజ్ 39.93, కానీ చేజింగ్‌లో 68.00గా ఉంది. 23 ఏళ్ల తిలక్.. ఛేజింగ్‌లో ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా ఇన్నింగ్స్‌ని ముందుకు తీసుకెళ్లి ఫినిష్ చేయడంలో టాప్ అని ప్రూవ్ చేశాడు. ఇండియా మాజీ కెప్టెన్, స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ కూడా ఇదే మాట అన్నాడు.ఇండియన్ క్రికెట్ చాలా మంది గ్రేట్ ఛేజర్స్‌ని చూసింది. విరాట్ కోహ్లి చాలా సంవత్సరాలు ఈ బాధ్యతను మోశాడు. తిలక్ ఇప్పటికీ తన కెరీర్ ప్రారంభంలోనే ఉన్నాడు, కానీ అతను చూపిన ప్రభావం గొప్పది. తిలక్ ఆడిన ఇంటర్నేషనల్ టీ20లలో, చేజింగ్‌లో ఎనిమిది సార్లు నాటౌట్‌గా ఉన్నాడు, వీటిలో ఇండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. మ్యాచ్ చేజారిపోతుందనుకున్న ప్రతిసారి తిలక్ ఇన్నింగ్స్ నిలబెట్టింది. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 166 పరుగులు చేయాలి, 116కే ఏకంగా 6 వికెట్లు కోల్పోయింది. తిలక్ 72 రన్స్ కొట్టి టీమ్‌ని గెలిపించాడు. 2025 ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌తో జరిగిన హై ప్రెజర్ మ్యాచ్‌లో భారత్ 20 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. మరోసారి తిలక్ కూల్‌గా ఆడుతూ ఛేజింగ్ ఫినిష్ చేశాడు. పరిస్థితి ఎంత కఠినంగా ఉంటే, తన ఆలోచన అంత క్లియర్‌గా ఉంటుందని తిలక్ నిరూపించాడు. తిలక్ మైండ్‌సెట్ గురించి టీమిండియా, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఓపెన్‌గా మాట్లాడాడు. 2022లో తొలి ఐపీఎల్ సీజన్ నుంచి తిలక్ సెల్ఫ్ బిలీఫ్ చూపించాడని చెప్పాడు. తనను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందు పంపమని అడిగాడని, గేమ్ ఫినిష్ చేస్తానని హామీ ఇచ్చాడని పేర్కొన్నాడు. అవకాశం ఇచ్చినప్పుడు చేసి చూపించాడని కూడా తెలిపాడు. తిలక్ ఆత్మవిశ్వాసంతో మాట్లాడాడని, అహంకారం కొంచెం కూడా లేదని రోహిత్ చెప్పాడు. తన గేమ్ గురించి అతడికి ఫుల్ క్లారిటీ ఉందని, బాధ్యత తీసుకోవడానికి ఆకలితో ఉన్నాడని చెప్పాడు. ఆ ఆటిట్యూడ్ తిలక్‌లో అలానే ఉందన్నాడు. 'తిలక్ ఒక బిగ్-మ్యాచ్ ప్లేయర్. ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు నిలబడగల వ్యక్తి. పాకిస్తాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్ ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్. వికెట్లు పడిపోతున్నాయి, క్రౌడ్ చాలా లౌడ్‌గా ఉంది. తిలక్ తన వయస్సుకు మించిన మెచ్యూరిటీతో అన్నీ హ్యాండిల్ చేశాడు.' అని రోహిత్ తెలిపాడు. తిలక్ ప్రస్తుతం సర్జరీ నుంచి కోలుకుంటున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఇండియా - న్యూజిలాండ్ టీ20 సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. కానీ 2026 టీ20 వరల్డ్ కప్ సమీపిస్తుండటంతో తిలక్ వర్మ రికవరీ అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. టీ20 టీమ్‌లో రెగ్యులర్ ప్లేయర్‌గా మారిన ఈ తెలుగబ్బాయి వరల్డ్ కప్ స్క్వాడ్‌లో కచ్చితంగా ఉండాలని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

# మూడు జట్లతోనే టీమిండియాకు ముప్పు!

అప్‌కమింగ్ ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి టీమిండియా అన్ని విధాల సిద్ధమైంది. ఈ మెగా టోర్నీకి చివరి సన్నదతగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. ఇప్పటి వరకు జరిగిన మూడు టీ20ల్లో పూర్తి ఆధిపత్యం చెలాయించి ఏకపక్ష విజయాలను సాధించింది. ముఖ్యంగా గౌహతి వేదికగా జరిగిన మూడో టీ20లో 154 పరుగుల లక్ష్యాన్ని 10 ఓవర్లలోనే ఛేదించి ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టించింది. భీకర బ్యాటింగ్ లైనప్‌కు ఫిదా అయిన దిగ్గజ క్రికెటర్లు గవాస్కర్, సైమన్ డౌల్.. టీమిండియాకు టీమిండియానే పోటీ అని కొనియాడారు. విధ్వంసకర బ్యాటింగ్.. మెరుపులాంటి ఫీల్డింగ్, కత్తిలాంటి బౌలింగ్‌తో సమతూకంగా కనిపిస్తున్న టీమిండియాకు మెగా టోర్నీలో మూడు జట్లతో ముప్పు పొంచి ఉంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే ఏ హోమ్ జట్టు టైటిల్ గెలవలేదు. ఈ రికార్డ్ కూడా భారత్‌ను కలవరపెడుతోంది. మెగా టోర్నీ లీగ్ దశలో టీమిండియాకు తిరుగులేకున్నా.. సూపర్-8లో గట్టి పోటీ ఎదురు కానుంది. నమీబియా, నెదర్లాండ్స్, అమెరికా, పాకిస్థాన్‌లతో గ్రూప్-ఏలో ఉన్న ఆతిథ్య భారత్ ఈజీగా సూపర్-8కు అర్హత సాధిస్తోంది. పాకిస్థాన్‌తో కాస్త పోటీ ఎదురైనా.. గతంతో పాటు ఇటీవల రికార్డ్‌లను పరిగణలోకి తీసుకుంటే టీమిండియాదే పైచేయిగా కనిపిస్తోంది. సూపర్-8లో టీమిండియాకు ఆస్ట్రేలియా గట్టి పోటీనిచ్చే అవకాశం ఉంది. ఐసీసీ టోర్నీల్లో ఆస్ట్రేలియాను ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేం. ముఖ్యంగా ఆసియా పిచ్‌లపై ఆసీస్ దుమ్మురేపుతోంది.



ఆడమ్ జంపా వంటి నాణ్యమైన స్పిన్నర్‌తో పాటు ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ వంటి డేంజరస్ హిట్టర్లు ఆ జట్టులో ఉన్నారు. తీవ్ర ఒత్తిడిలోనూ రాణించడం వారికి వెన్నతో పెట్టిన విద్య. భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023లో టీమిండియాను ఓడించే ఆసీస్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. మరోసారి అదే ఫలితాన్ని రిపీట్ చేసి విశ్వవిజేతగా నిలవాలనే పట్టుదలతో ఆసీస్ ఉంది. ఐపీఎల్ కారణంగా ఇక్కడి పిచ్‌లపై ఆసీస్ ఆటగాళ్లకు మంచి పట్టు ఉంది. ఈ క్రమంలోనే టీమిండియాకు ఆసీస్ గట్టి పోటీదారి కానుంది. పొట్టి ఫార్మాట్‌లో భారత్ తరహాలోనే అత్యంత దూకుడుగా ఆడే జట్టు ఇంగ్లండ్. హ్యారీ బ్రూక్ సారథ్యంలో ఆ జట్టు భీకరంగా కనిపిస్తోంది. జోస్ బట్లర్, లియామ్ లివింగ్ స్టోన్ వంటి హిట్టర్లతో ఇంగ్లండ్ బలంగా ఉంది.

# ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీతో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. అండర్-19 ప్రపంచ కప్ 2026 సూపర్ సిక్స్ లో భాగంగా జింబాబ్వే జరుగుతూన్న మ్యాచ్ లో బౌలర్లను ముప్పుతిప్పలు పెడుతూ కేవలం 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసి సంచలనం సృష్టించాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌లో అతను 4 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. అండర్-19 ప్రపంచ కప్‌లో ఇది మూడవ వేగవంతమైన అర్ధ సెంచరీగా నిలిచింది.ఇది టోర్నమెంట్‌లో ఉమ్మడి రెండో వేగవంతమైన అర్ధ సెంచరీగా మారింది. (జపాన్ ప్లేయర్ విల్ మలాజుక్ 23 బంతుల్లో చేసినదే మొదటి స్థానంలో ఉంది). అండర్-19 ప్రపంచ కప్‌లో ఇది మూడవ వేగవంతమైన అర్ధ సెంచరీగా నిలిచింది.బంగ్లాదేశ్‌పై 72 పరుగులు చేసిన తర్వాత ఈ టోర్నమెంట్‌లో ఇది వైభవ్ రెండవ అర్ధ సెంచరీగా నిలిచింది. అతను 41.50 సగటుతో 166 పరుగులు, 133.87 స్ట్రైక్ రేట్‌తో ఈ టోర్నమెంట్‌లో భారతదేశం తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఆయుష్ మాత్రే, ఆ తర్వాత వైభవ్ సూర్యవంశీ ఒకే ఓవర్‌లో అవుట్ అయ్యారు. ఆయుష్ 19 బంతుల్లో 21 పరుగులు చేశాడు. ఆ తర్వాత అతను ఐదవ



బంతికి వైభవ్ సూర్యవంశీని అవుట్ చేసి జింబాబ్వేకు మూడో వికెట్ ఇచ్చాడు. వైభవ్ 30 బంతుల్లో 50 పరుగులు చేశాడు.బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో జింబాబ్వే టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది.

# న్యూజిలాండ్ జట్టులో ప్రక్షాళన

ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు గడ్డు కాలం నడుస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఇప్పటికే జరిగిన మొదటి మూడు మ్యాచుల్లోనూ చిత్తుగా ఓడిపోయిన కివీస్, సిరీస్‌ను 0-3తో భారత్‌కు అప్పగించింది. ఈ నేపథ్యంలో తమ జట్టును ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్న న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు, ఇద్దరు ఆటగాళ్లను జట్టు నుండి విడుదల చేసి, వారి స్థానంలో సీనియర్ ఆటగాళ్లను ఆహ్వానించింది. వచ్చే నెలలో జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా ఈ మార్పులు అత్యంత ప్రాధాన్యతను సంతంతరించుకున్నాయి. భారత్‌తో జరిగిన మొదటి మూడు మ్యాచుల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన వేగవంతమైన బౌలర్ క్రిస్టియన్ క్లార్క్ మరియు ఓపెనింగ్ బ్యాటర్ టిమ్ రాబిన్సన్లను న్యూజిలాండ్ మేనేజ్‌మెంట్ జట్టు నుండి తప్పించింది. వీరిద్దరూ స్వదేశానికి తిరిగి వెళ్లనున్నారు. టీ20 ప్రపంచకప్‌కు ముందు జట్టు కలయికను సరిచూసుకోవడంలో భాగంగా యువ ఆటగాళ్లకు బదులు అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ భావిస్తున్నారు.సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచుల కోసం న్యూజిలాండ్ జట్టులోకి ముగ్గురు కీలక ఆటగాళ్లు వచ్చి చేరారు.జిమ్మీ నీషమ్: ఐపీఎల్, వివిధ దేశాల లీగ్ మ్యాచుల్లో ఆడిన అనుభవం ఉన్న నీషమ్, ఆల్‌రౌండర్‌గా జట్టుకు సమతుల్యతను తీసుకురానున్నాడు. లూకీ ఫెర్గూసన్: తన వేగంతో భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టగల సామర్థ్యం ఫెర్గూసన్‌కు ఉంది. భారత పిచ్‌లపై అతనికి ఉన్న అవగాహన జట్టుకు కీలకం కానుంది.



# అభిషేక్‌కు ఇషాన్ కిషన్ సరైన జోడి..

టి20 ప్రపంచకప్ 2026 ఆరంభం అవ్వడానికి కొన్ని రోజుల సమయం మాత్రమే ఉంది. ఫిబ్రవరి 7న టి20 ప్రపంచకప్ ఆరంభం కానుంది. ఈసారి ప్రపంచకప్ భారత్, శ్రీలంకలు వేదికలుగా జరగనుంది. మార్చి 8 వరకు జరుగుతుంది. అంతేకాకుండా ఈసారి జరిగే వరల్డ్ కప్‌లో ఏకంగా 20 జట్లు పాల్గొంటున్నాయి. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ ప్రపంచకప్‌లో ఆడనుంది. ఇక ఈ ప్రపంచకప్‌నకు ముందు టీమిండియా కివీస్‌తో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడుతోంది. తొలి మూడు టి20ల్లో టీమిండియాదే పైచేయి. మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే భారత్ సిరీస్‌ను సొంతం చేసుకుంది. చివరి రెండు టి20లను కూడా ప్రపంచకప్‌కు వార్మప్ మ్యాచ్‌లుగా ఉపయోగించుకోవాలని చూస్తోంది.ఇక ఈ టి20 ప్రపంచకప్‌నకు ముందు ఒక సమస్య టీమిండియాను వేధిస్తోంది. అదే ఓపెనింగ్ సమస్య. మొన్నటి వరకు గిల్ ఓపెనర్‌గా ఉంటూ విఫలం అయ్యాడు. ఇక తాజాగా సంజూ సామ్సన్ అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేస్తున్నాడు. అయితే తొలి మూడు టి20ల్లోనూ అతడు ఘోరంగా విఫలం అయ్యాడు. ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాడు. ఈ క్రమంలో టి20 ప్రపంచకప్‌లో సంజూ సామ్సన్‌ను బెంచ్‌కే పరిమితం చేసి ఇషాన్ కిషన్‌ను ఓపెనర్‌గా పంపాలనే డిమాండ్ వినిపిస్తుంది. అభిషేక్ శర్మకు సరైన జోడి అతడే అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. తొలి టి20లో విఫలం అయిన ఇషాన్ కిషన్ ఆ తర్వాత జరిగిన రెండు టి20ల్లోనూ రెచ్చిపోయి ఆడాడు.

# దుమ్మురేపిన ముంబై ఇండియన్స్



వుమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో జోరు కనబర్చిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఒక్కసారిగా ఢీలా పడింది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ కొట్టిన దెబ్బకు విలవిలలాడుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లో ఓడి డేంజర్ జోన్‌లో నిలిచింది. మరోవైపు ప్లే ఆఫ్స్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ దుమ్మురేపింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ నాట్ సీవర్ బ్రంట్(57 మ్యాచ్‌ల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 100) విధ్వంసకర శతకంతో 15 పరుగుల తేడాతో ఆర్‌సీబీని ముంబై ఓడించింది. ఈ గెలుపుతో లీగ్ ప్రారంభ మ్యాచ్‌లో ఎదురైన మ్యాచ్‌కు ముంబై ప్రతీకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నాట్ సీవర్ నాటు కొట్టుడుకు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 199 పరుగులు చేసింది. హేలీ మాథ్యూస్(39 బంతుల్లో 9 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(12 బంతుల్లో 20) దూకుడుగా ఆడింది. ఆర్‌సీబీ బౌలర్లలో లారెన్ బెల్ రెండు వికెట్లు తీయగా.. నదినే డీక్లెర్క్, శ్రేయాంక పాటిల్ చెరో వికెట్ తీసారు.అనంతరం ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 184 పరుగులు చేసింది. రిచా ఘోష్(50 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లతో 90) ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. గ్రేస్ హ్యారీస్(15), స్మృతి మంధాన(6), జార్జియో వోల్(9), గౌతమి నాయక్(1) తీవ్రంగా నిరాశపర్చారు. రిచా ఘోష్‌కు అండగా ఒక్క బ్యాటర్ రాణించినా ఫలితం మరోలా ఉండేది. ముంబై బౌలర్లలో హీలీ మాథ్యూస్(3/10) ఆర్‌సీబీ పతనాన్ని శాసించింది. షబ్నీమ్ ఇస్మాయిల్, అమెలియా కేర్ రెండేసి వికెట్లు తీయగా.. అమన్‌జోత్ కౌర్ ఒక వికెట్ తీసింది.వరుసగా 5 విజయాలతో ఇప్పటికే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకున్న ఆర్‌సీబీ.. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి నేరుగా ఫైనల్ చేరే అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇప్పటికిప్పుడు ఆర్‌సీబీకి వచ్చిన ప్రమాదం ఏం లేదు. యూపీ వారియర్స్‌తో గురువారం జరిగే తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో విజయం సాధిస్తే ఏ జట్టుతో సంబంధం లేకుండా ఆర్‌సీబీ ఫైనల్ చేరుతుంది. కానీ ఆ జట్టులో కూడా ఓడితే మాత్రం.. గుజరాత్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.ఈ రెండు జట్లు తమ చివరి రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే 10 పాయింట్స్‌తో నిలుస్తాయి. ఇప్పటికే ఆర్‌సీబీ 10 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. అప్పుడు మెరుగైన రన్ రేట్ ఉన్న జట్టు ఫైనల్ చేరుతుంది. ఈ రెండు జట్లతో పోలిస్తే ఆర్‌సీబీ రన్‌రేట్ మెరుగ్గా ఉంది. ఆఖరి మ్యాచలో ఓడినా రన్‌రేట్ కాపాడుకుంటే ఆర్‌సీబీకి ఫైనల్ బెర్త్ దక్కుతుంది. కానీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఓడితే ఆర్‌సీబీ ఆత్మ విశ్వాసం దెబ్బతిననుంది. ఆర్‌సీబీ తమకు అలవాటైన రీతిలోనే ఒక్క మ్యాచ్ ఓడితే వరుసగా చేతులెత్తేస్తోంది.

బుధవారం, జనవరి 28, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12



# మేలో దేవర-2 షూటింగ్

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'కు సీక్వెల్‌పై అప్డేట్ వచ్చింది. 2024లో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత దీనిపై పెద్దగా అప్‌డేట్స్ రాకపోవడంతో నెట్టింట రకరకాల వార్తలు ప్రచారమయ్యాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత సుధాకర్ ఓ కార్యక్రమంలో 'దేవర 2'అప్‌డేట్ పంచుకున్నారు. ఈ ఏడాది మేలో దీని సీక్వెల్ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదిలో సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. 'దేవర' విడుదలై ఏడాదైన సందర్భంగా గతేడాది సెప్టెంబర్‌లో నిర్మాణసంస్థ ఈ సీక్వెల్‌పై ఓ పోస్ట్ పెట్టింది. 'ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే పేరు ఇది. తాను పంచిన ప్రేమ, తాను చూపిన భయం.. ఎప్పటికీ మర్చిపోలేరు. 'దేవర 2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది.'దేవర 2'పై కొరటాల గతంలో కొన్ని ఇంటర్వ్యూల్లో మాట్లాడి అంచనాలు పెంచేశారు. మొదటిభాగం కంటే రెండో భాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఆయన వెల్లడించారు. పార్ట్-1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు

# జననాయగన్‌కు మరోమారు చుక్కెదురు

## సింగిల్ బెంచ్ తీర్పును పక్కన పెట్టిన హైకోర్టు



విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్'కు మరోసారి చుక్కెదురైంది. 'జన నాయగన్' యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తీర్పును మద్రాసు హైకోర్టు మంగళవారం పక్కనపెట్టింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది. సెన్సార్ బోర్డుకు తన వాదనలు వినిపించడానికి న్యాయపరమైన అవకాశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టు పేర్కొంది. అలాగే, ఈ వ్యవహారాన్ని రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా కాదా.. అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తగినవిధంగా మరోసారి విచారణ చేసి ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్‌కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ సినిమా విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. జన నాయగన్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు జనవరి 9న మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. ఈ స్టేను సవాలు చేస్తూ నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీని విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. జనవరి 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని నేడు సింగిల్ బెంచ్‌ను ఆదేశించింది.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' డబ్బింగ్ షురూ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా డబ్బింగ్ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్ , హరీష్ శంకర్ దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా హరీష్ శంకర్ రాసిన పవర్‌ఫుల్ డైలాగులకు పవన్ తనదైన శైలిలో గొంతును అందించబోతుండటం హైలైట్‌గా మారనుంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు టాక్ నడుస్తుంది. వాస్తవానికి ఆ తేదీన విడుదల కావాల్సిన రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం వాయిదా పడటంతో, ఆ స్థానాన్ని 'ఉస్తాద్ భగత్ సింగ్' భర్తీ చేయనున్నట్లు సమాచారం. శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఈసారి పర్ఫార్మెన్స్ బద్దలైపోద్ది' అంటూ ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను చెప్పకనే చెప్పగా, ఇప్పుడు డబ్బింగ్ పనులు మొదలవ్వడం సినిమా విడుదలకు అడుగులు వేగంగా పడుతున్నాయనే సంకేతాలను ఇస్తోంది.

# కొంటెగా కవ్విస్తున్న మీనాక్షి..




కాస్త గ్యాప్ దొరికితే చాలు సోషల్ మీడియాలో దూరిపోయే సెలబ్రిటీలు ఈమధ్య మరింత ఎక్కువైపోయారు. అందులో భాగంగానే సినిమాలకు సంబంధించిన ప్రమోషన్స్ తో పాటు తమ ఉనికిని చాటుకోవడానికి ఇలా అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరికొంతమంది లంగా ఓణీలలో.. చీరకట్టులో సాంప్రదాయంగా కనిపిస్తూ అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సంక్రాంతి హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి కొంటెగా కవ్విస్తూ కొన్ని ఫోటోలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంది.
ఎల్లో, మెరూన్ రెడ్ కాంబినేషన్లో ఉన్న లంగావోణీ ధరించిన ఈమె.. తన అందాలతో అభిమానులను మెస్మరైజ్ చేసింది. కొంటెగా ఫోటోలకు ఫోజులు ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.." కొంచెం నాటీ..కొంచెం స్వీట్" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం మీనాక్షి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈమె అందాన్ని చూసి అభిమానులు ముగ్ధులు అవుతున్నారు. అంతేకాదు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ అద్భుతం అంటూ కొంతమంది కామెంట్లు చేస్తుండగా.. మరికొంతమంది నెటిజన్స్ మీనాక్షి అందానికి ఎంతటి వారైనా ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్ పెడుతున్నారు. ఇంకొంతమంది మీనాక్షి మన ఇంటి అమ్మాయి అంటూ ఎవరికి వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం.
మీనాక్షి మోడల్ గా తన కెరీర్ను ఆరంభించింది. 2018 లో మిస్ ఇండియాగా, మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ ఫస్ట్ రన్నరప్ నిలిచి అందరిని ఆశ్చర్యపరిచింది. 2021లో సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాలో హీరోయిన్గా నటించి తెలుగు తెరకు పరిచయమైంది . ఇకపోతే ఈ సినిమా సమయంలోనే సుశాంత్ తో మంచి స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం కాస్త అప్పుడప్పుడు కలిసి కనిపించే రేంజ్ కి వెళ్ళింది

# 20 ఏళ్లు పూర్తి చేసుకున్న హ్యాపీ



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మూవీ కెరీర్‌లో క్లాసిక్ హిట్‌గా నిలిచిన చిత్రాలలో 'హ్యాపీ' ఒకటి. కరుణాకరన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2006లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ చిత్రం నేటితో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్‌ను షేర్ చేశారు. 2006 జనవరి 27న విడుదలైన ఈ సినిమా రెండు దశాబ్దాల కాలాన్ని పూర్తి చేసుకున్న వేళ, తన జర్నీలో ఇది అత్యంత ఆనందాన్ని ఇచ్చిన చిత్రమని బన్నీ గుర్తుచేసుకున్నాడు. అద్భుతమైన విజన్‌తో ఈ కథను తెరకెక్కించిన దర్శకుడు ఎ. కరుణాకరన్‌కు, తన సహ నటి జెనీలియాకు, విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి ప్రాణం పోసిన యువన్ శంకర్ రాజా సంగీతాన్ని, సాంకేతిక నిపుణుల కృషిని ప్రశంసిస్తూనే, తన తండ్రి అల్లు అరవింద్ మరియు గీతా ఆర్ట్స్ సంస్థ అందించిన మద్దతును ఆయన కొనియాడారు. మలయాళంలో కూడా ఘనవిజయం సాధించి అక్కడ బన్నీకి బలమైన ఫ్యాన్ బేస్‌ను సంపాదించి పెట్టిన ఈ సినిమా జ్ఞాపకాలను అభిమానులు ప్రస్తుతం ట్రెండ్ చేస్తున్నారు.

# ఇది ఫ్లెక్సీ కాదు... కొత్త సినిమా ప్రకటన!




ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర వినూత్న ఆలోచనలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేయడం ఆసక్తికరంగా మారింది. సాధారణ ఫ్లెక్సీలా కాకుండా, సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందించిన ఈ ప్రకటన సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల 'షో టైమ్ – సినిమా తీద్దాం రండి' పేరుతో మూవీ మేకింగ్ రియాలిటీ షోను ప్రకటించిన అనిల్ సుంకర, ప్రతిభావంతులైన కొత్తవారికి అవకాశాలు కల్పించాలనే తన ఆశయాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఏటీవీ ఒరిజినల్స్ బ్యానర్‌పై కొత్త నటీనటులతో రూపొందించే చిత్రానికి 'ఎయిర్‌ఫోర్స్ బెజవాడ బ్యాచ్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు.విజయవాడలోని ఓ ప్రముఖ కూడలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యానర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మట్టివాసనతో, వినోదాత్మక సందేశంతో రూపొందించిన ఈ ప్రకటన ప్రత్యేకంగా నిలుస్తోంది. 'అమెరికాకి వెళ్లి మా బెజవాడ బ్యాచ్‌ని ఖాళీగా తిరక్కండిరా, ఏదో ఒక పని చేసుకోమని సలహాలు ఇచ్చేంత స్థాయికి ఎదిగిన మా అర్జున్‌కు స్వదేశాగమన శుభాకాంక్షలు' అనే సంభాషణ సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.విజయవాడ నేపథ్యంలో సాగే ఈ చిత్రం, నిరుద్యోగులైన నలుగురు యువకుల జీవితాల్లో చోటు చేసుకునే సంఘటనల ఆధారంగా రూపొందుతోంది. వారు తమ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎదురయ్యే కష్టాలు, ప్రతికూల పరిస్థితులను ఎలా అధిగమించారు? చివరికి ఎలా విజయం సాధించారు? అనేదే ఈ చిత్ర కథాంశం.



# రణబాలిలో ఎఐ ఉపయోగించలేదు

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రాబోతున్న 'రణబాలి' టైటిల్ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ వీడియోలోని అద్భుతమైన విజువల్స్ చూసి, ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రూపొందించినదని పలు జర్నలిస్ట్‌లతో పాటు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఈ వార్తలపై దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ స్పందిస్తూ.. 'రణబాలి' గ్లింప్స్‌లో ఎక్కడా ఏఐ వాడలేదని స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఇందులోని ప్రతి ఫ్రేమ్‌ను సాంకేతిక బృందం ఎంతో కష్టపడి సంప్రదాయ పద్ధతుల్లోనే డిజైన్ చేసిందని, కేవలం ఈ చిన్న వీడియో కోసమే తమ టీమ్ కొన్ని నెలల పాటు శ్రమించిందని ఆయన వెల్లడించారు. 'టాక్సీవాలా' తర్వాత రాహుల్ దర్శకత్వంలో వస్తున్న ఈ పీరియడ్ డ్రామా 1854 –1878 మధ్య బ్రిటిష్ పాలన కాలం నాటి వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతోంది. రష్మిక మందన్న 'జయమ్మ' పాత్రలో నటిస్తుండగా, అజయ్–అతుల్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. విజయ్ దేవరకొండను ఒక వీరుడిలా చూపిస్తూ భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026న విడుదల కానుంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com